RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్ : పి. సైదులు, సంపుటి : 03 సంచిక : 04 మంగళవారం 02-12-2025 పేజీలు : 8

## బైడెన్, హారిస్ అమెరికాను మోసం చేశారు- ఆ దేశాల నుంచి సుదీర్ఘకాలం వలసలు నిలిపివేస్తున్నా : ట్రంప్

వైట్‌హౌస్ సమీపంలో జరిగిన కాల్పుల ఘటనతో వలసలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. కొన్ని దేశాల నుంచి సుదీర్ఘకాలం వలసలు ఆపేస్తున్నట్లు వెల్లడించారు. అమెరికాకు ఇప్పటికే చాలా సమస్యలు ఉన్నాయని, ఇక మరిన్ని వలసలు అవసరం లేదని పేర్కొన్నారు. అంతేకాకుండా ఈ విషయంలో అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైటడన్ పాలను తీవ్రంగా విమర్శించారు. జో బైడెన్, మాజీ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ దేశాన్ని మోసం చేశారని విమర్శించారు.'కాల్పులకు పాల్పడిన అఫ్గాన్ పౌరుడు లాంటి వారు దేశంలో ఉన్నారు. సోమాలియన్లు వంటి అనేక మంది కూడా ఉన్నారు. వాళ్లు ఎవరూ దేశంలో ఉండకూడదు. వారిలో చాలా మంది మంది పనికిరాని వారు. అందుకే వాళ్లు అవసరం లేదు. ఆ దేశాలకు ప్రభుత్వం లేదు(సోమాలియా వంటి దేశాలకు ఉద్దేశించి). సైన్యం లేదు, పోలీసులు కూడా లేరు. ఒకరినొకరు చంపుకునే దేశాలు. అలాంటి వారు అమెరికాకు వచ్చి మా దేశాన్ని ఎలా నడపాలో చెప్పడం మేము కోరుకోము. అలాగే 19 కంటే ఎక్కువ దేశాలు ఈ పరిమితుల్లోకి రావచ్చని ఆయన సూచించారు. అవి మంచి దేశాలు కావు, నేరాలతో నిండిన దేశాలు. మాకు అలాంటి వారి అవసరం లేదు' అని ట్రంప్ అన్నారు.ఇక బైడెన్ ప్రభుత్వమే దేశాన్ని చెడగొట్టిందని ట్రంప్ ఆరోపించారు. తనిఖీలు లేని, పూర్తిగా తనిఖీ చేయని వలసదారులను దేశంలోకి అనుమతించి దేశాన్ని మోసం చేశారని తన సొంత సోషల్ మీడియా ట్రూత్‌లో పోస్ట్ చేశారు.'ఆమె మరణానికి బాధ్యత బైడెన్ ప్రభుత్వానిదే' బైడెన్ ప్రభుత్వం అనేక అత్యంత ప్రమాదకర దేశాల నుంచి వచ్చిన వ్యక్తులను సరైన దర్యాప్తు లేకుండా అమెరికాలోకి అనుమతించిందని హోంల్యాండ్ సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్ (డీహెచ్‌ఎస్) ఆరోపించింది.




## కేరళ సీఎం పినరయి విజయన్‌కు షాక్

- ఆ కేసులో ఈడీ నోటీసులు- మరో ఇద్దరికి కూడా!
- ఫెమా ఉల్లంఘనల కేసులో కేరళ ముఖ్యమంత్రి విజయన్‌కు ఈడీ నోటీసులు జారీ



## డిజిటల్ అరెస్ట్ మోసాలపై సీబీఐ దర్యాప్తునకు సుప్రీంకోర్టు ఆదేశం

- సీబీఐకి అప్పగించేలా అనుమతి ఇవ్వాలంటూ అన్ని రాష్ట్రాలకు సుప్రీం సూచన
- సీబీఐకి అప్పగించేలా అనుమతి ఇవ్వాలంటూ అన్ని రాష్ట్రాలకు సుప్రీం సూచన


దేశవ్యాప్తంగా జరుగుతున్న డిజిటల్ అరెస్ట్ మోసాలపై ముందుగా దర్యాప్తు చేపట్టాలని కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ)ను ఆదేశించింది సుప్రీంకోర్టు. ఇందుకు సంబంధించిన కేసుల దర్యాప్తును సీబీఐకి అప్పగించేలా

## ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉండేవాళ్లను గెలిపిస్తే

# గ్రామం అభివృద్ధి చెందదు

- సీఎం రేవంత్ రెడ్డి

బీసీలు ఎంతమంది ఉన్నారో వందేళ్లుగా లెక్కలేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సామాజిక కుల సర్వే చేసి అన్ని కులాల లెక్కలు తీసుకున్నామని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ రూ.8 లక్షల కోట్ల అప్పు చేసి పోయారని వివర్శించారు. ఓవైపు కేసీఆర్ చేసిన అప్పులు తీరుస్తూనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. అభివృద్ధిని అడ్డుకునే వాళ్లను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించవద్దని సూచించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉండేవాళ్లను గెలిపిస్తే గ్రామం అభివృద్ధి చెందదని చెప్పారు. మంత్రుల వద్దకు వెళ్లి గ్రామానికి నిధులు అడిగే నేతలను సర్పంచ్‌లుగా గెలిపించుకోవాలని, ప్రభుత్వంతో కలిసి పని చేసే వారిని గెలిపిస్తేనే గ్రామం బాగుపడుతుందని సూచించారు.



నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణ కేంద్రంలో నిర్వహించిన ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాల బహిరంగ సభలో మాట్లాడారు.

**పాలమూరు జిల్లా కరవు, వలసలకు మాత్రమే పేరు :** పాలమూరు జిల్లాలోని ప్రాజెక్టులను పదేళ్ల పాటు నిర్లక్ష్యం చేశారని, ఉమ్మడి రాష్ట్రంలోనూ, ప్రత్యేక తెలంగాణలోనూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నిర్లక్ష్యానికి గురైందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఈ ప్రాంతానికి ఏదైనా చేయాలని గతంలో ఏ నాయకుడు కూడా అనుకోలేదని విమర్శించారు. అందుకే ఈసారి ఇక్కడి ప్రజలు 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను గెలిపించారని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తికావొస్తుందని రేవంత్ గుర్తు చేశారు. రెండు సంవత్సరాలు విజయోత్సవ సభను మక్తల్‌లో నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని, పాలమూరు బిడ్డను ప్రజలు గెలిపించి అధికారం కట్టబెట్టారని వెల్లడించారు.

**ఎకరాకు రూ.20 లక్షల పరిహారం :** ఈసారి పాలమూరు జిల్లా ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయాలని నిర్ణయించామని తెలిపారు. పదేళ్ల నిర్లక్ష్యానికి గురైన నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని చేపట్టామని అన్నారు. నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పథకంపై కేసులు వేసి అడ్డుకున్నారని ఆరోపించారు. రైతులు నష్టపోవద్దని ఎకరాకు రూ.20 లక్షల పరిహారం ఇచ్చేందుకు ముందుకు వచ్చామని, పాలమూరు జిల్లాలో కృష్ణానది పారుతున్నా, ఇక్కడి నేలకు నీళ్లు అందలేదని, మాయగాళ్ల మాటలు విని ప్రాజెక్టులు, అభివృద్ధి పనులను అడ్డుకోవద్దని సూచించారు. ఎంత డబ్బు ఖర్చయినా సరే మక్తల్ - నారాయణపేట ప్రాజెక్టులు పూర్తి చేస్తామని హామీ చేశారు.

**ఐఐటీ మంజూరు :** ఇరిగేషన్, ఎడ్యుకేషన్‌ను ప్రాధాన్య అంశాలుగా తీసుకున్నామని సీఎం తెలిపారు. వలసలు పోవటం వల్ల పాలమూరు జిల్లా బిడ్డలు విద్యకు దూరమయ్యారని అన్నారు. జిల్లాలో

మిగతా 2లో

- వనపర్తి, నారాయణపేట్ జిల్లాల్లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ప్రజాపాలన, ప్రజా విజయోత్సవాల బహిరంగ సభలో ప్రసంగం



## ఓటమిని ఒప్పుకొనే మనసు విపక్షానికి లేదు- చట్టసభల్లో డ్రామాలొద్దు

- ప్రధాని మోదీ

- పార్లమెంట్ సమావేశాలకు ముందు మాట్లాడిన ప్రధాని మోదీ
- రాజకీయ వైరుధ్యాలను పక్కనపెట్టి నిర్మాణాత్మక చర్చ జరపాలని వెల్లడి
- పార్లమెంటులో డ్రామాలు కాకుండా విధానాలపై చర్చ జరగాలన్న ప్రధాని
- విపక్షాలు ఓటమి బాధ నుంచి బయటపడి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచన
- కొత్తగా ఎన్నికైన, యువ ఎంపీలకు మాట్లాడే అవకాశం కల్పించాలని వ్యాఖ్యలు
- భారత్ ప్రజాస్వామ్యాన్ని, ఆర్థిక ప్రగతిని ప్రపంచం గమనిస్తోందని వెల్లడి

**ఢిల్లీ :** బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎదురైన ఓటమిని కొన్ని పార్టీలు జీర్ణించుకోలేక పోతున్నాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ విమర్శించారు. భేదాభిప్రాయాలన్నీ పక్కన పెట్టి పార్లమెంటు శీతాకాల సమావేశాలను విజయవంతం చేయాలని విపక్ష పార్టీలకు ఆయన పిలుపునిచ్చారు. దేశానికి ఉపయోగపడే బలమైన విధానాలు, చట్టాలు పార్లమెంటులో ఆమోదం పొందేందుకు సహకరించాలని కోరారు. పార్లమెంటు శీతాకాల సమావేశాలకు ముందు దేశ ప్రజలను ఉద్దేశించి ఈమేరకు ప్రధాని మోదీ ప్రసంగించారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాల తరహాలో ఈ సెషన్ వృథా కాకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్రతిపక్షాలకు ప్రధాని సూచించారు. నాటకాలు ఆడే అవకాశం సదా ఉంటుందని, ఎవరికైనా డ్రామాలు వేయాలని ఉంటే వేయొచ్చని మోదీ వ్యాఖ్యానించారు. కానీ పార్లమెంటులో ఆడాల్సింది డ్రామా కాదని, ఇది డెలివరీ జరగాల్సిన చోటు అని పేర్కొన్నారు. బిహార్ ఎన్నికల్లో ఓడిపోయామనే బాధలో కొన్ని పార్టీలు ఇప్పటికే చాలా

మిగతా 2లో

## పార్లమెంట్ సమావేశాలు కుదించడంపై ప్రతిపక్షాల ఆగ్రహం




- -20 రోజుల నుంచి 15 రోజులకు పార్లమెంటు సమావేశాల కుదింపు
- -సమావేశాలను సజావుగా జరిపే ఉద్దేశం కనిపించడం లేదన్న శివసేన ఎంపీ ప్రియాంక
- -పార్లమెంటులో చర్చను అణచివేయాలని ప్రభుత్వం చూస్తోందన్న కాంగ్రెస్ నేత సురేంద్ర రాజ్ పుత్

పార్లమెంట్ శీతాకాల సమావేశాలను కుదించడంపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పించాయి. సాధారణంగా ఈ సమావేశాలు 20 రోజులు జరుగుతాయి. అయితే, ఈసారి 15 రోజుల పాటు మాత్రమే జరగనున్నాయి. నేటి నుంచి ఈ నెల 19 వరకు సమావేశాలు జరగనుండగా, ఇందులో నాలుగు రోజులు సెలవులు ఉన్నాయి. శీతాకాల సమావేశాలను కుదించడంపై శివసేన (ఉద్ధవ్ ఠాక్రే) ఎంపీ ప్రియాంక చతుర్వేది విమర్శలు చేశారు.పార్లమెంట్ సమావేశాలను సజావుగా జరిపే ఉద్దేశం అధికార పక్షానికి ఉన్నట్లు కనిపించడం లేదని ప్రియాంక చతుర్వేది అన్నారు. అహంకారంతో ప్రతిచోట అధికారం నిలుపుకుంటామనే భావన

మిగతా 2లో

## రైతుబంధు, రుణమాఫీపై కుట్ర: రేవంత్ సర్కార్‌పై హరీశ్‌రావు ఫైర్


- రేవంత్ సర్కార్ రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని హరీశ్ విమర్శ
- రైతుబంధును ఒకే పంటకు కుదించే కుట్ర చేస్తున్నారని మండిపాటు
- సోయా, మక్క రైతుల ఖాతాల్లో 48 రోజులైనా డబ్బులు జమ కాలేదని ఆరోపణ




## అధికార, విపక్షాలకు సమాన అవకాశం కల్పించాలి

-రాజ్యసభలో ఖర్గే

-ప్రతిపక్షాల తరపున రాధాకృష్ణన్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఖర్గే



రాజ్యసభ ఛైర్మన్‌గా అధికార, విపక్షాలకు సమాన అవకాశం కల్పించాలన్నారు రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే. ప్రతిపక్షాల తరఫున రాధాకృష్ణన్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఆయన, సభలో కార్యకలాపాలు సజావుగా సాగేందుకు ప్రతిపక్షాల సహకారం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా మాజీ ఉపరాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్, రాజ్యసభలో చేసిన ప్రసంగాన్ని గుర్తుచేశారు ఖర్గే. రాజ్యసభ ఛైర్మన్‌గా తొలిసారి కార్యకలాపాలను ఆరంభించిన ఆయనకు సభ సభ్యులు స్వాగతం పలికారు."రాజ్యసభ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మీకు నా తరఫున, ప్రతిపక్షాల తరఫున హృదపూర్వక అభినందనలు తెలుపుతున్నాను. రాజ్యసభ కస్టోడియన్‌గా ప్రభుత్వం, ప్రతిపక్షం

మిగతా 2లో

## ఓటమిని ఒప్పుకొనే మనసు విపక్షానికి లేదు-

# చట్టసభల్లో డ్రామాలొద్దు : ప్రధాని మోదీ

విమర్శలు చేశాయని, పార్లమెంటు సెషన్‌లో వాళ్ల నినాదాలకు కాకుండా విధాన రూపకల్పనకే ప్రాధాన్యత ఉంటుందని మోదీ తేల్చి చెప్పారు.

**ఓటమిపై ఫ్రస్ట్రేషన్‌ను, గెలుపుపై అహంభావాన్ని ప్రదర్శించొద్దు**

'దేశ ప్రజలకు ఉపయోగపడే ప్రయోజనకర చర్చకు తావు ఇచ్చేలా వ్యవహరించాలని నేను విపక్ష పార్టీలను కోరుతున్నాను. రాజకీయాల్లో నెగెటివిటీ పనిచేసే అవకాశాలు ఉంటాయి. కానీ అంతిమంగా దేశ నిర్మాణం కోసం పాజిటివ్ థింకింగ్ అవసరం. నెగెటివిటీని పక్కన పెట్టి, దేశ నిర్మాణంపై శ్రద్ధ పెట్టాలి.

సరైన, సముచితమైన, సందర్భోచిత అంశాలనే పార్లమెంటు సెషన్‌లో విపక్షాలు ప్రస్తావించాలి. బిహార్ ఎన్నికల్లో ఓటమితో అలుముకున్న ఫ్రస్ట్రేషన్‌ను బయటపెట్టే యుద్ధ భూమిగానో, గెలుపుతో ఏర్పడిన అహంభావాన్ని ప్రదర్శించే వేదికగానో పార్లమెంటును మార్చొద్దు. బిహార్ ఎన్నికలు జరిగి చాలా రోజులైనా, కొన్ని పార్టీలు ఇంకా ఆ ఎఫెక్ట్ నుంచి బయటికి వచ్చినట్టు కనిపించడం లేదు' అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు

**'రాజకీయ వైరుధ్యాలను పక్కనపెట్టి, నిర్మాణాత్మక చర్చ జరపాలి'**

'భారత ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో అధికార, విపక్షాలు కీలక పాత్ర పోషించాలి. రాజ్యసభ, లోక్‌సభ ఎంపీలు అందరూ రాజకీయ వైరుధ్యాలను పక్కనపెట్టి, నిర్మాణాత్మక చర్చ జరపాలి. వికసిత భారత్ దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. భారత ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం కొత్త ఎత్తులను చూస్తోంది. వికసిత భారత్ సాకారానికి విపక్షాలు చేయూత ఇవ్వాలి. జాతీయ స్థాయి అంశాలు, చట్టసభల ప్రధాన వ్యవహారాలు, ఆర్థిక విధానాల రూపకల్పనపై జరిగే చర్చల్లో భాగం కావాలి' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

**పార్లమెంటులో అంశాలను లేవనెత్తడం డ్రామా కాదు : ప్రియాంకా గాంధీ**

డ్రామాలొద్దు, డెలివరీ కావాలంటూ ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ అగ్ర నాయకురాలు, వయనాడ్ ఎంపీ ప్రియాంకాగాంధీ మండిపడ్డారు. పార్లమెంటులో వివిధ రకాల అంశాలను విపక్షాలు లేవనెత్తడం, వాటిపై చర్చలు జరపడం డ్రామా కాదని, అది ప్రజాస్వామ్య వ్యవస్థ పనితీరులో ఒక భాగమన్నారు.

ప్రజలకు అవసరమైన, ప్రజలకు సంబంధించిన అంశాలపై పార్లమెంటులో చర్చించకపోవడమే ఒక డ్రామా అని ప్రియాంక కామెంట్ చేశారు.

ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ (ఎస్ఐఆర్), తీవ్ర వాయు కాలుష్యం వంటి వాటిపై పార్లమెంటులో తప్పకుండా చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఇవన్నీ అత్యవసరంగా పార్లమెంటులో చర్చించాల్సిన అంశాలని పేర్కొన్నారు.

# ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉండేవాళ్లను గెలిపిస్తే గ్రామం అభివృద్ధి చెందదు : సీఎం రేవంత్ రెడ్డి

ప్రతి నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేశామని, ఉమ్మడి పాలమూరు జిల్లాకు ఐఐటీ మంజూరు చేసుకున్నామని, పాలమూరు యూనివర్సిటీకి అడిగిన కోర్సులన్నీ మంజూరు చేశామని తెలిపారు.

**200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ :** ఒకప్పుడు మహిళలు ఎక్కడికి వెళ్లాలన్నీ ఛార్జీలకు ఇబ్బంది పడేవారని అన్నారు. ఛార్జీ డబ్బుల కోసం భర్త మీద, పిల్లల మీద ఆధారపడాల్సిన పరిస్థితి ఉండేదని, మహిళలు ఉచితంగా బస్సుల్లో తిరుగుతుంటే కొందరు కళ్లల్లో నిప్పులు పోసుకుంటున్నారని విమర్శించారు. మహిళలు బస్సుల్లో ఉచితంగా తిరగటమే కాదు బస్సులకు యజమానులు అయ్యారని అన్నారు. పొదుపు సంఘాల మహిళలు పెట్రోలు బంక్‌లకు యజమానులు అయ్యారని, ధనవంతులు తిన్నట్టే పేదలు కూడా సన్నబియ్యం తినాలని భావించామని చెప్పారు.

హైటెక్ సిటీలో 150 క్యాంటీన్లను మహిళా సంఘాలకు కేటాయించామని, పేదలందరికీ 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని, 35 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఎస్సీ వర్గీకరణ సమస్య పరిష్కారమైందమని వివరించారు.

"బీసీలు ఎంతమంది ఉన్నారో వందేళ్లుగా లెక్కలేదు. సామాజిక కుల సర్వే చేసి అన్ని కులాల లెక్కలు తీసుకున్నాం. కేసీఆర్ రూ.8 లక్షల కోట్ల అప్పు చేసి పోయారు. ఓవైపు కేసీఆర్ చేసిన అప్పులు తీరుస్తూనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. అభివృద్ధిని అడ్డుకునే వాళ్లను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించవద్దు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉండేవాళ్లను గెలిపిస్తే గ్రామం అభివృద్ధి చెందదు. మంత్రుల వద్దకు వెళ్లి గ్రామానికి నిధులు అడిగే నేతలను సర్పంచ్‌లుగా గెలిపించుకోవాలి. ప్రభుత్వంతో కలిసి పనిచేసే వారిని గెలిపిస్తేనే గ్రామం బాగుపడుతుంది."– రేవంత్ రెడ్డి, సీఎం

**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన :** నారాయణపేట, వనపర్తి జిల్లాల పర్యటనలో భాగంగా ముందుగా మక్తల్‌లో రూ.200 కోట్లతో నిర్మించే ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మక్తల్ – నారాయణపేట మధ్య 4 లైన్ల రోడ్డు నిర్మాణానికి, మక్తల్‌లో క్రీడాభవనం, ఇతర అభివృద్ధి పనులకు మంత్రులతో కలిసి శంకుస్థాపన చేశారు. వనపర్తి జిల్లాలో రూ.151.92 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు, జూరాల దిగువన రూ.121.92 కోట్లతో హైలెవెల్ వంతెన నిర్మాణానికి, ఆత్మకూరు మున్సిపాలిటీలో 50 పడకల ఆస్పత్రి నిర్మాణానికి కూడా ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తికావొస్తుందని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

రెండేళ్ల విజయోత్సవ సభను మొదట మక్తల్ లో నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలోనూ, ప్రత్యేక తెలంగాణలోనూ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నిర్లక్ష్యానికి గురైందని, ఉమ్మడి పాలమూరు జిల్లాలకు ఏదైనా చేయాలని గతంలో ఏ నేత అనుకోలేదని తెలియజేశారు. అందుకే ఈ సారి పాలమూరు జిల్లా ప్రజలు 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను గెలిపించారని, స్వాతంత్ర్యం వచ్చిన తొలిరోజుల్లో ఈ జిల్లా నుంచి బూర్గుల రామకృష్ణారావు సిఎం అయ్యారని అన్నారు. తర్వాత 75 ఏళ్లలో పాలమూరు జిల్లా నుంచి ఎవరూ సిఎం కాలేదని, ఇన్నాళ్లకు పాలమూరు బిడ్డ రాష్ట్ర సిఎంగా మీ ముందు నిలబడ్డారని రేవంత్ పేర్కొన్నారు. దశాబ్దాలుగా పాలమూరు జిల్లా కరువు, వలసలకు మాత్రమే పేరుగాంచిందని, పాలమూరు నుంచి ఎంపిగా చేసిన మాజీ సిఎం కూడా ఈ జిల్లాకు ఏమీ చేయలేదని విమర్శించారు.

# కేరళ సీఎం పినరయి విజయన్‌కు షాక్

**కేరళ :** కేరళ సీఎం పినరయి విజయన్‌కు ఎదురుదెబ్బ తగిలింది. కేఐఐఎఫ్‌బీ మసాలా బాండ్ కేసులో పినరయి విజయన్, మాజీ ఆర్థిక మంత్రి థామస్ ఇస్సాక్, సీఎం ప్రధాన కార్యదర్శి కేఎం అబ్రహంలకు ఎన్ ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నోటీసులు జారీ చేసింది. రూ.466 కోట్ల ఫెమా ఉల్లంఘనల నేపథ్యంలో ఈడీ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు అధికారులు తెలిపారు.

వ్యక్తిగత హాజరు అవసరం లేని ఈ నోటీసును విదేశీ మారక ద్రవ్య నిర్వహణ చట్టం (ఫెమా) నిబంధనల ప్రకారం ఈడీ 10–12 రోజుల క్రితం జారీ చేసింది. అయితే ఈ నోటీసుకు ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రత్యక్షంగా లేదా ప్రతినిధి ద్వారా సమాధానం ఇస్తే సరిపోతుంది. మసాలా బాండ్ లావాదేవీలో విదేశీ మారక ద్రవ్య నియమాల ఉల్లంఘన జరిగినట్లు ఈడీ గుర్తించింది. ఈ ఒప్పందంపై మూడేళ్ల దర్యాప్తు తర్వాత పినరయి విజయన్ సహా మరో ఇద్దరికి నోటీసులు జారీ చేసింది. ఆ నోటీసులకు వారి స్పందన తర్వాత తదుపరి చర్యలు తీసుకుంటారు.

**రూ.2000 కోట్ల కేసులో విజయన్‌కు నోటీసులు**

కేరళ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్ మెంట్ ఫండ్ బోర్డ్ (కేఐఐఎఫ్ బీ) అనేది కేరళ రాష్ట్రంలో మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల కోసం నిధులు సేకరించే ప్రభుత్వ సంస్థ. రాష్ట్రంలోని పెద్ద, కీలకమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు నిధులు సమకూర్చడానికి రూ. 50,000 కోట్లను సమీకరించే ప్రణాళికలో భాగంగా 2019లో తొలి మసాలా బాండ్ జారీ ద్వారా రూ. 2,150 కోట్లు సేకరించారు. అయితే 2019లో విదేశీ మారక ద్రవ్య నిబంధనలను ఉల్లంఘిస్తూ, మసాలా బాండ్ ద్వారా నిధులను సేకరించారని ఈడీ ఆరోపిస్తోంది. ఈ షోకాజ్ నోటీసులు కేఐఐఎఫ్‌బీ నిధుల సేకరణ విధానంపై తీవ్ర అనుమానాలను రేకెత్తిస్తున్నాయి. కాగా, ఈ కేసు దర్యాప్తులో ఇప్పటికే ఈడీ మాజీ ఆర్థిక మంత్రి థామస్ ఇస్సాక్‌కు రెండు సార్లు గతంలో నోటీసులు జారీ చేసింది.

**ఆర్థిక మంత్రిపై ఆరోపణలు**

ముఖ్యంగా కేరళ మాజీ ఆర్థిక మంత్రి థామస్ ఇస్సాక్‌పై ఈ ఆరోపణలు తీవ్రంగా ఉన్నాయి. ఎందుకంటే ఆయన హయాంలోనే 2018–19లో కేఐఐఎఫ్‌బీ లండన్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో ఈ మసాలా బాండ్‌లను జారీచేసింది. ఈ లావాదేవీల ద్వారా సేకరించిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం మౌలిక సదుపాయాల అభివృద్ధికి వాడింది. అయితే, ఈ నిధుల సేకరణలో ఫెమా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం, సేకరించిన నిధులను సక్రమంగా నిర్వహించకపోవడం వంటి అంశాలపై ఈడీ ప్రధానంగా దృష్టి పెట్టింది. ఈ నోటీసులపై ఆయా వ్యక్తుల నుంచి త్వరలో వచ్చే స్పందనను బట్టి ఈడీ తదుపరి చర్యలకు సిద్ధమవుతోంది.

**సీఎంకే ఈడీ నోటీసులు**

అయితే ఏకంగా సీపీఎం అగ్రనేత, కేరళ సీఎం పినరయి విజయన్‌కే ఈడీ రూ.466 కోట్ల వ్యవహారంలో నోటీసులు జారీ చేయడం ప్రస్తుతం దేశ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వచ్చే ఏడాది అసెంబ్లీ జరగనున్న నేపథ్యంలో సీఎంకే నోటీసులు జారీ చేయడంతో రాజకీయ రంగు పులుముకుంది. ఇదే అంశంపై అధిరార ఎల్డీఎఫ్‌ను విపక్ష యూడీఎఫ్ కూటమి ఇరకాటంలో పెట్టే అవకాశం ఉంది. అలాగే విజయన్‌పై ఎప్పటి నుంచో ఆరోపణలు చేస్తున్న బీజేపీకి కూడా ఇది ప్రధాన అస్త్రంగా మారే ఛాన్స్ ఉంది.

**కుమార్తెపైనా ఈడీ కేసు**

గతంలో కేరళ సీఎం పినరయి విజయన్ కుమార్తె వీణపై ఈడీ మనీలాండరింగ్ కేసు నమోదు చేసింది. వీణ నిర్వహిస్తున్న ఐటీ సంస్థకు ఓ ప్రైవేటు కంపెనీ అక్రమంగా చెల్లింపులు చేసిందనే ఆరోపణలతో ఈ కేసు నమోదైనట్లు ఈడీ అధికారులు తెలిపారు. కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ పరిధిలోని సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ కార్యాలయం దాఖలు చేసిన ఫిర్యాదును పరిగణనలోకి తీసుకొని వీణ సంస్థపై, మరికొందరిపై పీఎంఎల్ఏ కేసును ఈడీ నమోదు చేసినట్లు పేర్కొన్నారు. కొచ్చిన్ మినరల్స్ అండ్ రూటైల్ లిమిటెడ్ (సీఎంఆర్ఎల్) అక్రమ లావాదేవీల్లో ఆమె ప్రమేయం ఉన్నట్లుగా ఆరోపణలు రావడంతో కంపెనీల చట్టం ఉల్లంఘన కింద అభియోగాలు నమోదయ్యాయి.

# అధికార, విపక్షాలకు సమాన అవకాశం కల్పించాలి : రాజ్యసభలో ఖర్గే

రెండింటికి సమానంగా వ్యవహరించాలి. మీరు రెండు పక్షాలను సమానంగా చూస్తారని మీము విశ్వాసంతో ఉన్నాం. మీరు నిష్పాక్షికంగా ఉంటారని, ప్రతిపక్షాన్ని, ట్రెజరీ బెంచీలను సమానంగా చూస్తారనే నమ్మకం మాకు ఉంది."ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పార్లమెంట్ వేదికగా ప్రజాసమస్యలపై చర్చించడానికి బదులు మరోసారి నాటకీయ ప్రసంగం చేశారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. కాంగ్రెస్ రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఉంటుందని తెలిపారు. "సమస్యలపై చర్చించకుండా ప్రజల దృష్టిని మరల్చేందుకు బీజేపీ చేస్తున్న డ్రామాను ఆపేయాలి. సాధారణ పౌరులు నిరోద్యోగం, ద్రవ్యోల్బణం, ఆర్థిక అసమానతలతో ఇబ్బందులు పడుతున్నారు. పార్లమెంట్‌లో మణిపూర్ సమస్య లెవనెత్తినప్పుడు అందరూ మౌనంగా ఉన్నారు. అవిశ్వాస తీర్మానం పెట్టాక దానిపై చర్చించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ వల్ల పనిఒత్తిడి పెరిగి అనేక మంది బీఎల్ఓలను ప్రాణాలను కోల్పోతున్నారు. ప్రతిపక్షాల ఓట్ చోరీపైనా పోరాడాతున్నాయి. ఈ అంశంపైన పార్లమెంట్‌లో చర్చించేవరకు నిరంతరం పోరాడుతాం. " అని ఖర్గే అన్నారు.

మరోవైపు చట్టసభల్లో డ్రామాలొద్దని, టిప్స్ ఇస్తానంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విసిరిన వ్యంగ్యాస్త్రాలపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ వాద్రా స్పందించారు. సమావేశాల్లో భాగంగా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్), దిల్లీ కాలుష్యం వంటి తీవ్రమైన అంశాలను లేవనెత్తడం డ్రామా ఎలా అవుతుందని ఆమె మోదీని ప్రశ్నించారు. "ఎన్నికల నిర్వహణలో అవకతవకలు, ఎస్ఐఆర్, కాలుష్యం వంటివి తీవ్రమైన అంశాలు. వాటిపైన చర్చిద్దాం. ఈ అంశాలపై చర్చ లేకపోతే పార్లమెంట్ దేనికి? వాటి గురించి మాట్లాడటమేమీ డ్రామా కాదు. ప్రజా సమస్యలపై ప్రజాస్వామ్య చర్చలకు అనుమతించకపోవడమే డ్రామా అంటే" అని ప్రధాని మోదీ విమర్శలకు ప్రియాంక గాంధీ సమాధానం ఇచ్చారు.అంతకుముందు శీతకాల సమావేశాలు ప్రారంభానికి ముందు పార్లమెంటు ఆవరణలో మీడియాతో మాట్లాడిన ప్రధాని ప్రతిపక్షాలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రతిపక్షాలు తమ ఓటమి నిరాశను వెళ్లగక్కడానికి పార్లమెంటును ఉపయోగించుకుంటున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. సభా సమయాల్లో డ్రామాలు వద్దని, చట్టసభల్లో చర్చలు తప్పనిసరని హితవు పలికారు. దేశాభివృద్ధి కోసం విపక్షాలు ప్రభుత్వంతో కలిసి రావాలని మోదీ సూచించారు. గత పదేళ్లుగా ప్రతిపక్షాలు ఆడుతున్న ఆట, దేశ ప్రజలకు ఇక ఏమాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు. వారు తమ వ్యూహాన్ని మార్చుకోవాలని వారికి కొన్ని టిప్స్ ఇవ్వడానికి తాను సిద్ధంగా ఉన్నానని ప్రధాని మోదీ విపక్షాలకు చురకలంటించారు. దేశ ప్రగతి కోసం పార్లమెంటులో అర్థవంతమైన చర్చలు జరగాలన్నారు. పరాజయం కూడా ఒప్పుకునే మనసు విపక్షానికి లేదని ఆరోపించారు. తాము మాత్రం విపక్షాలను కలుపుకొని ముందుకెళ్తనట్లు ప్రధాని చెప్పారు. దేశ ప్రగతి కోసం మంచి సూచనలు, సలహాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు ప్రధాని వెల్లడించారు.

## రైతుల మీదకు నెట్టేయకండి

# దిల్లీ వాయుకాలుష్యానికి అసలు కారణాలు కనుక్కోండి: సుప్రీం

వాయు కాలుష్యంపై నిరంతర పర్యవేక్షణ అవసరం– పంట వ్యర్థాలే కాదు, మిగతా కారణాలపై కూడా ఫోకస్ పెట్టండి– సుప్రీంకోర్టు

దేశ రాజధాని దిల్లీ–ఎన్‌సీఆర్ పరిసర ప్రాంతాల్లో నెలకొన్న వాయుకాలుష్యం సమస్యపై సుప్రీం కోర్టు సోమవారం కీలక వ్యాఖ్యలు చేసింది. ఇది కేవలం శీతాకాలంలో ఒక 'ఆచారం'లాగా విచారణ చేయదగ్గ కేసు కాదని పేర్కొంది. వాయుకాలుష్యానికి స్వల్పకాలిక, దీర్ఘకాలిక పరిష్కారాల కోసం నెలలో రెండు సార్లు దీనిని విచారణకు తీసుకుంటామని స్పష్టం చేసింది.

ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చిలతో కూడిన ధర్మాసనం ఈ సందర్భంగా మరో కీలక వ్యాఖ్య చేసింది. దిల్లీలో పెరుగుతున్న వాయు కాలుష్యానికి రైతులను నిందించడం సరికాదని వ్యాఖ్యానించింది. పంట వ్యర్థాలను కాల్చడాన్ని రాజకీయం సమస్యగా లేదా (ఈగో) అహంకార సమస్యగా మార్చవద్దని పేర్కొంది.

వాస్తవానికి సీజేఐ సూర్యకాంత్ హరియాణాలోని హిస్సార్ ప్రాంతానికి చెందిన ఒక రైతు కుటుంబానికి చెందినవారు. అందుకే ఆయన దిల్లీ కాలుష్యానికి ప్రధాన కారణం హరియాణాలోని రైతులు పంట వ్యర్థాలు కాల్చడం అనే ప్రధానమైన నిందపై ఓ సూటి ప్రశ్న వేశారు. "కొవిడ్ సమయంలో రైతులు పంట వ్యర్థాలను కాల్చారు. అయినప్పటికీ ప్రజలు చాలా స్పష్టంగా నీలి ఆకాశాన్ని చూడగలిగారు? రాత్రి వేళ ఆకాశంలో నక్షత్రాలు చూశారు. అంటే వాయుకాలుష్యానికి ఇంకా అనేక ఇతర కారణాలు ఉన్నాయనే విషయాన్ని ఇది స్పష్టం చేస్తుంది" అని అన్నారు.

ఈ సందర్భంగా వాయుకాలుష్యం ముప్పును నివారించడానికి కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని సుప్రీంకోర్టు కోరింది. కమిషనర్ ఆఫ్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్, సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, సహా ఇతర సంస్థలకు నిర్దిష్ట సూచనలు చేయాలని సూచించింది. వాయుకాలుష్య నివారణకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక చర్యలు చేపట్టేలా దిశానిర్దేశం చేయాలని కోరింది. తదుపరి విచారణను డిసెంబర్ 10కి వాయిదా వేసింది.కేంద్ర ప్రభుత్వం తరఫున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి, దిల్లీలోని వాయుకాలుష్యానికి అనేక కారణాలు ఉన్నాయని తెలిపారు. పంట వ్యర్థాల దహనం, వాహన కాలుష్యం, నిర్మాణాలు చేపట్టేటప్పుడు వెలువడే ధూళి, రోడ్డుపై ఎగసే ధూళి, బయోమాస్ దహనం లాంటి అనేక కారణాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. వీటన్నింటినీ నివారించేందుకు తీసుకుంటున్న చర్యల గురించి కూడా తాను వివరిస్తానని చెప్పారు. ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ కమిషన్ అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను సంప్రదించి వ్యర్థాల దహనం, వాహనాల ఉద్గారాల నివారణకు వివరణాత్మక కార్యాచరణ ప్రణాళికలను రూపొందించిందని, వాటిని అమలు చేయడానికి చర్యలు తీసుకుంటోందని అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య న్యాయస్థానానికి తెలియజేశారు.ఈ సందర్భంగా సీజేఐ దేశంలో ప్రణాళిక లేని పట్టణాభివృద్ధి గురించి కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. "దేశంలోని జనాభాకు అనుగుణంగా ఏ నగరమూ నిర్మించబడలేదు. ప్రతి ఇంటికి చాలా కార్లు ఉండాలనే ఆలోచనతో వాటిని నిర్మించలేదు. మరి వాయుకాలుష్య నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటారో, మాకు ఏం చెబుతారో, కేవలం అవి కాగితంపై మాత్రమే ఉంటాయో చూద్దాం" అని అన్నారు.

దేశ రాజధాని దిల్లీలో చాలా కాలంగా గాలి నాణ్యత దారుణంగా పడిపోతోంది. శీతాకాలంలో అయితే మరీదారుణమైన పరిస్థితి. దీనికి పొరుగు రాష్ట్రాలైన పంజాబ్, హరియాణాల్లో పంట వ్యర్థాలను కాల్చడమే ప్రధాన కారణమని దిల్లీ ప్రభుత్వం ఆరోపిస్తోంది.

# డిజిటల్ అరెస్ట్ మోసాలపై సీబీఐ దర్యాప్తునకు సుప్రీంకోర్టు ఆదేశం

అనుమతి ఇవ్వాలంటూ బంగాల్, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ సహా అన్ని రాష్ట్రాలకు సూచించింది. దీంతో పాటు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు నోటీసులు జారీ చేసింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చితో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఈ మేరకు ఆదేశాలు ఇచ్చింది. హరియాణాలో వృద్ధ దంపతులు డిజిటల్ అరెస్ట్ బారిన పడిన ఘటనను సుమోటోగా స్వీకరించిన సుప్రీం, ముఖ్యంగా సీనియర్ సిటిజన్లు దీని బారిన అధికంగా పడుతున్నారని అభిప్రాయపడింది.

**'ఏఐ, మెషీన్ లర్నింగ్ లాంటి సాంకేతికతను ఎందుకు వినియోగించట్లేదు'**

సైబర్ మోసాలకు ఉపయోగించిన బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేయడంలో ఏఐ, మెషీన్ లర్నింగ్ లాంటి సాంకేతికతను ఎందుకు వినియోగించడం లేదని ప్రశ్నించింది. ఇన్ఫర్‌మేషన్ టెక్నాలజీ జోక్యం చేసుకుని వివరాలు అందించాలని, డిజిటల్ అరెస్ట్ కేసుల్లో సీబీఐ దర్యాప్తునకు సహకారం అందించాలని ఆదేశించింది. పౌరులను మోసం చేయడంలో సహకారం అందించిన బ్యాంక్ అధికారులను గుర్తించాలని సీబీఐకి చెప్పింది. ఆఫ్‌శోర్ ట్యాక్సులు ఉన్న దేశాల్లో ఉంటూ మోసాలకు పాల్పడున్న నేరస్థులను పట్టుకునేందుకు ఇంటర్‌పోల్ సాయం తీసుకోవాలని సీబీఐకి సూచించింది. సైబర్ మోసాలకు వాడే అవకాశం ఉన్నందున ఒక వ్యక్తికి అనేక సిమ్‌లు కేటాయించకుండా టెలికాం ఆపరేటర్లు ఆదేశాలు ఇవ్వాలని టెలికాం మంత్రిత్వ శాఖను అదేశించింది. ఆన్‌లైన్ మోసాలను అడ్డుకునేందుకు సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్లను ఏర్పాటు చేయాలని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు చెప్పింది. దీనిపై కేంద్ర హోం, టెలికాం, ఆర్థిక సహా పలు శాఖల స్పందన తెలియజేయాలంటూ సొలిసిటర్ జనరల్‌ను ఆదేశించింది. ప్రజలను మోసం చేసే ఖాతాలను ఫ్రీజ్ చేసేలా సీబీఐ సహా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని పోలీసు దర్యాప్తు సంస్థలకు స్వేచ్ఛ ఇవ్వాలని అభిప్రాయపడింది.ప్రస్తుతం ఆన్‌లైన్ మోసాలు మరింత అధునాతనంగా మారిపోతున్నాయి. దీనికి 'డిజిటల్ అరెస్ట్' పేరుతో చేసే మోసమే ఒక ప్రధాన ఉదాహరణ. ఇందులో మోసగాళ్లు చట్టాన్ని అమలు చేసే అధికారులుగా నటిస్తూ, ఇక్కడ వ్యక్తులకు వాట్సాప్/స్కైప్ వంటి ప్లాట్‌ఫాంల ద్వారా ఫోన్ కాల్ చేస్తారు. సీబీఐ, ఆదాయపన్ను అధికారులు లేదా కస్టమ్స్ ఏజెంట్ల వలె చెలామణి అయ్యే మోసగాళ్లు ఇక్కడ వ్యక్తులకు ఫోన్ చేసి బెదిరింపులకు దిగుతారు. మీరు లేదా మీ కుటుంబ సభ్యుల్లో ఒకరు మనీలాండరింగ్, పన్ను ఎగవేత లేదా మాదకద్రవ్యాల/మానవ అక్రమ రవాణా వంటి తీవ్రమైన నేరంలో పాలుపంచుకున్నారంటూ లేదా ఇందులో మీ పేరు/అడ్రస్ ఉందంటూ చెబుతారు. మీ ఆధార్ కార్డు/పాన్ ద్వారా అక్రమ లావాదేవీలు జరిగాయని నేర అభియోగిస్తారు. ఈ కేసులో డిజిటల్ అరెస్ట్ అయ్యారంటూ బెదిరిస్తూ, వ్యక్తిగత బ్యాంకు సమాచారం లేదా పెద్ద మొత్తంలో డబ్బు డిమాండ్ చేస్తారు.

# పార్లమెంట్ సమావేశాలు కుదించడంపై ప్రతిపక్షాల ఆగ్రహం

వారిలో కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. పార్లమెంటరీ విధానాలను అనుసరించాల్సిన అవసరం లేదని వారి అభిప్రాయంగా కనిపిస్తోందని అన్నారు.కేవలం 15 రోజులలో 13 బిల్లులు తీసుకురావాలని చూస్తున్నారని, అంటే వీటిపై సరైన చర్చ జరగాలని వారు కోరుకోవడం లేదని అన్నారు. నిరసనల మధ్య ఈ బిల్లులను ఆమోదించాలని చూస్తున్నారని ఆరోపించారు.కాంగ్రెస్ జాతీయ అధికార ప్రతినిధి సురేంద్ర రాజ్‌పుత్ కూడా శీతాకాల సమావేశాలను కుదించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పక్షం పార్లమెంటులో చర్చను అణచివేయాలని చూస్తోందని విమర్శించారు. పార్లమెంటు సమావేశాలు ప్రజల కోసం నిర్వహిస్తారని, ప్రతిపక్షాలు ప్రజల తరఫున గళం విప్పడానికి అవకాశం ఉండాలని అన్నారు.

పార్లమెంటులో ప్రజా సమస్యలను ప్రస్తావించడానికి, ప్రశ్నించడానికి ప్రతిపక్షానికి లోక్ సభ స్పీకర్, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి, ఎన్డీయే ప్రభుత్వం అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. ప్రతిపక్షాలను నిలువరించడం ద్వారా సభను అడ్డుకునే ప్రయత్నాలు చేయవద్దని కోరారు. ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం సభలో చర్చకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు.శీతాకాల సమావేశాలను కుదించడం చూస్తుంటే ప్రభుత్వం తన బాధ్యతల నుంచి తప్పించుకున్నట్లుగా కనిపిస్తోందని కాంగ్రెస్ ఎంపీ శుఖ్‌దేవ్ భగత్ అన్నారు. జవాబుదారీతనం లేకుండా ప్రభుత్వం ప్రవర్తిస్తోందని మండిపడ్డారు.

పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభమయ్యాయి. 15 రోజుల పాటు సాగనున్న ఈ సమావేశాలు డిసెంబర్ 19న ముగియనున్నాయి. దేశ చరిత్రలోనే ఈ అతితక్కువ సమయం కొనసాగిన శీతాకాల సమావేశాలుగా ఇవి నిలవనున్నాయి. ప్రధాని మోదీ ప్రభుత్వం 13 బిల్లులను ఆమోదం కోసం జాబితా చేసింది. వీటిలో ఒకటి ఆర్డినెన్స్ స్థానంలో ఉండగా రెండింటిని లోక్‌సభ కమిటీ ఆమోదించింది. ఈసారి సమావేశాలు వాడీవేడీగా సాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై పార్లమెంటులో చర్చించాలని మెజార్టీ విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. దిల్లీ పేలుడు ఘటన నేపథ్యంలో దేశ భద్రత, విదేశాంగ విధానం, రైతుల సమస్యలు, దిల్లీలో వాయు కాలుష్యంపైనా చర్చించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. ఎస్ఐఆర్‌పై చర్చ చేపట్టాల్సిందేనని తృణమూల్ కాంగ్రెస్ కూడా డిమాండ్ చేసింది. %పార్లమెంట్ శీతాకాల సమావేశాల తొలిరోజే లోక్ సభలో వాయిదాల పర్వం మొదలైంది. ఉదయం సభ ప్రారంభంకాగానే ఇటీవల మృతిచెందిన ఐదుగురు మాజీ ఎంపీలకు నివాళులు అర్పించారు. తర్వాత దేశానికి పురస్కారాలు తెచ్చిన మహిళ క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. అనంతరం ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ–%ా×=%పై చర్చ జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ క్రమంలో మధ్యాహ్నం 12 గంటల వరకూ లోక్‌సభను స్పీకర్ ఓం బిర్లా వాయిదా వేశారు. అనంతరం సభలో పొగాకు, పొగాకు ఉత్పత్తులపై ఎక్సైజ్ సుంకం, మణిపుర్ గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్, పాన్‌మసాలా తయారీపై కొత్త సెస్ విధించేలా బిల్లులను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారు. దీంతో విపక్షాలు ఆందోళన చేపట్టగా సభను మధ్యాహ్నం 2గంటలకు స్పీకర్ వాయిదా వేశారు. అనంతరం సభ ప్రారంభం కాగానే మరోసారి విపక్ష సభ్యులు నినాదాలు చేశారు. విపక్షాల ఆందోళన మధ్యే మణిపుర్ గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. విపక్షాల నిరసనలు కొనసాగడంతో సభను స్పీకర్ మంగళవారానికి వాయిదా వేశారు. అటు రాజ్యసభలోనూ ఎస్ఐఆర్‌పై చర్చ పెట్టాలని విపక్షాలు నిరసనలు తెలిపాయి. ఎస్ఐఆర్‌పై చర్చ పెట్టేందుకు తాము సిద్ధమేనని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు స్పష్టం చేశారు. కానీ, తక్షణమే చర్చ పెట్టడం సరికాదన్నారు. చర్చ పెట్టేందుకు తగిన సమయం ఉంటుందని అంతవరకు ఆగాలని విపక్షాలను కోరారు. ఐనప్పటికీ విపక్ష సభ్యులు నిరసనలు కొనసాగించగా రాజ్యసభ సైతం మంగళవారానికి వాయిదా పడింది.

# రైతుబంధు, రుణమాఫీపై కుట్ర: రేవంత్ సర్కార్‌పై హరీశ్‌రావు ఫైర్

మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు తెలంగాణ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రైతు భరోసా, రుణమాఫీ, పంటల కొనుగోలు వంటి అన్ని అంశాల్లోనూ రేవంత్ రెడ్డి సర్కార్ విఫలమైందని, రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని ఆయన ధ్వజమెత్తారు.

గత అసెంబ్లీ ఎన్నికల ముందు మూడు పంటలకు రైతుబంధు ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్, ఇప్పుడు దానిని ఒకే పంటకు కుదించేందుకు కుట్ర చేస్తోందని హరీశ్‌రావు ఆరోపించారు. సుమారు 70 లక్షల ఎకరాల్లోని దీర్ఘకాలిక పంటలకు నగదు ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. సోయా, మక్క పంటలను కొనుగోలు చేసిన 48 గంటల్లో డబ్బులు వేస్తామని చెప్పి, 48 రోజులు గడిచినా రైతుల ఖాతాల్లో జమ చేయలేదని విమర్శించారు. గత యాసంగికి సంబంధించిన రూ.1,150 కోట్ల సన్న వడ్ల బోనస్‌ను కూడా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.సంగారెడ్డి జిల్లాపై ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టుల నిర్మాణాలను ఈ ప్రభుత్వం నిలిపివేసిందని ఆరోపించారు. ఈ ప్రాజెక్టుల పనులు వెంటనే ప్రారంభించకపోతే, త్వరలోనే తాను పాదయాత్ర చేపడతానని హెచ్చరించారు. నారాయణఖేడ్‌లో 8 కొత్త చెరువులకు భూసేకరణ పూర్తయినా పనులు మొదలుపెట్టలేదని, దీనిపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమాధానం చెప్పాలని కోరారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలోని అనంతసాగర్, సిర్గాపూర్‌లలో జరిగిన మల్లన్న జాతర ఉత్సవాల్లో పాల్గొన్న సందర్భంగా హరీశ్‌రావు ఈ వ్యాఖ్యలు చేశారు.

# మరో కేసులో బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు జైలు శిక్ష

బంగ్లాదేశ్ మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనాకు మరో అవినీతి కేసులో ఎదురుదెబ్బ తగిలింది. పూర్బాచల్ న్యూ టౌన్ ప్రాజెక్టులో భూముల కేటాయింపులో అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణలపై ఢాకాలోని ప్రత్యేక కోర్టు ఆమెకు ఐదేళ్ల జైలు శిక్ష విధించింది. సోమవారం ఈ సంచలన తీర్పును వెలువరించింది.ఇదే కేసులో హసీనా సోదరి షేక్ రెహానాకు ఏడేళ్లు, ఆమె మేనకోడలు, బ్రిటిష్ ఎంపీ తులిప్ సిద్ధిఖీకి రెండేళ్ల జైలు శిక్షను కోర్టు ఖరారు చేసింది. ఢాకా స్పెషల్ జడ్జి కోర్టు–4 న్యాయమూర్తి ఎండీ రబియుల్ ఆలం ఈ తీర్పును ప్రకటించారు. నిందితులు ముగ్గురూ కోర్టుకు హాజరు కాలేదు. కేసులో మరో 14 మంది నిందితులకు కూడా తలా ఐదేళ్ల జైలు శిక్ష పడింది.

# పట్టణ అభివృద్ధికి ప్రజలు సహకరించాలి

◆ వీధిలైట్లును ప్రారంభించిన శాసనసభ్యులు ◆ బంధం చెరువును మరో ట్యాంక్ బండ్‌గా తయారు చేస్తా.. శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్





**తొలి అక్షరం మహబూబాబాద్ బ్యూరో డిసెంబర్ 01 :** పట్టణ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్ కోరారు. సోమవారం పురపాలక సంఘ పరిధిలోని నెహ్రూ సెంటర్ నుండి పత్తిపాక వరకు ఏర్పాటుచేసిన వీధిలైట్లను శాసనసభ్యులు ప్రారంభించారు.
ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ... పట్టణ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.. 59 కోట్ల 62 లక్షలు విడుదల చేసిందని, నెహ్రూ సెంటర్ నుండి పత్తిపాక కు వెళ్లే రోడ్డు వైల్డ్‌ను సహకరించాలని కోరారు.
బంధం చెరువును మరో ట్యాంక్ బండుగా మారు స్తానని హామీ ఇచ్చారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కాంట్రాక్టర్లను తప్పిదం వల్ల నెహ్రూ సెంటర్ నుండి పత్తిపాక రోడ్లు ఆగిపోయాయని, సోనియమ్మ రాజ్యంలో ప్రజల దగ్గరికి ప్రజా పాలన వచ్చిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ కమిషనర్ రాజేశ్వర్, అధికారులు, జిల్లా నాయకులు, యువజన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయలి.





- సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి,
- ప్రతిపక్ష పార్టీలకు బుద్ధి చెప్పాలి.
- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి .

**తొలిఅక్షరం/ నెక్కొండ మండలం డిసెంబర్ 1 :** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో రానున్న స్థానిక సంస్థ ల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యం గా ప్రతి కార్యకర్త నాయకులు పనిచేయాలి గౌరవ స్థానిక నర్సంపేట నియోజక వర్గశాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి పిలుపునిచ్చారు. నెక్కొండ పట్టణంలో ని వాసవి కల్యాణ మండపంలో మండల స్థాయి కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశని కి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాధవ రెడ్డి, మాట్లాడుతూ అభ్యర్థుల గెలుపు కోసం అందరూ కలిసి సమన్వయంతో పని చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ లు ప్రజలకు వివరించాలని కోరారు. అభివృద్ధి ధ్యేయం గా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తున్నందుకు ప్రజలు అభినందిస్తున్నారు. వారి సహకారం తో రాబోయే అన్ని గ్రామ ల లో స్థానిక సంస్థ ల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీబలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలి అని కోరారు. ఈ సమావేశంలో అధికార పార్టీకి ఓటు వేసి పల్లెల్లో అభివృద్ధికి బాటలు వేద్దాం అన్నారు. ఈ కార్యక్రమం లో టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, పెండం రామానంద్, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు,డాక్టర్ పులి అనిల్ కుమార్ మండల అధ్యక్షులు బక్కి అశోక్, మాజీ జడ్పీటీసీ బానోత్ సింగులాల్,జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్,ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్లు ఆవుల శ్రీనివాస్, మాదటి శ్రీనివాస్, లావుడ్యా తిరుమల్ ,నర్సంపేట మున్సిపాలిటీమాజీ ఫ్లోర్లీడర్ వేముల సాంబయ్య,పాలయి రవి కుమార్, మదాసి రవి, మండల ఉపాధ్యక్షులు గరికపాటి హనుమంత రావు, పోలిశెట్టి భాను రామాలయం కమిటి చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివకుమార్,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రామారావు శిరీష రాము,మహిళా మండల అధ్యక్షురాలు తాటిపత్రి నాగేంద్రమ్మ,మార్కెట్ డైరెక్టర్లు రావుల మైపాల్ రెడ్డి,దూదిమెట్ల కొమురయ్య,మార్కెట్ డైరెక్టర్లు రావుల మైపాల్ రెడ్డి, కొత్తపెల్లి రత్నం, బొమ్మెరాబోయిన రమేష్ సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతిరెడ్డి,మండల కాంగ్రెస్ నాయకులు పట్టణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

- కందిమల్ల గోపాల్ రెడ్డి - సర్పంచ్ అభ్యర్థి నీర్నంల



**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 1 :** నీర్నంల గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కందిమల్ల గోపాల్ రెడ్డి స్థానిక శివాలయంలో పూజలు నిర్వహించుకొని కార్యకర్తలతో కలిసి ర్యాలీగా బయలుదేరి నామినేషన్ వేసినారు అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ్యం పైన అనేక మౌలిక సదుపాయాల పైన ప్రజల్లో అవగాహన కల్పిస్తానని స్థానికంగా ఉన్న ప్రభుత్వ పాఠశాల ను దత్తత తీసుకొని ప్రతి విద్యార్థికి కార్పొరేట్ లెవల్లో విద్య అందించడానికి కృషి చేస్తానని గ్రామంలో ఉన్న పెండింగ్ సమస్యలను స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశం ఆశీస్సులతో పూర్తి చేస్తానని గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్ది కన్నతల్లి లాంటి గ్రామానికి రుణపడి ఉండడానికి గ్రామ ప్రజలు సర్పంచ్ గా అవకాశం కల్పించాలని తెలిపినారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఆవుల నరసింహ ప్రధాన కార్యదర్శి పేరమండ్ల నవీన్ మాజీ సర్పంచ్ గంగుల వెంకటరెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల మురళి వార్డు మెంబర్ అభ్యర్థులు మాజీ ప్రజా ప్రతినిధులు యువజన నాయకులు గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# రేపే అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



**తొలి అక్షరం మహబూబాబాద్ బ్యూరో డిసెంబర్ 01 :** దివ్యాంగుల అంతర్జాతీయ దినోత్సవం రేపు జిల్లా కేంద్రంలో ఘనంగా కార్యక్ర మాలు నిర్వహించినట్లు పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా గిరిజన భవనంలో డిసెంబర్ మూడో తారీఖున అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంను ఘనంగా నిర్వహించినట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఎం. సబిత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మానవ హక్కులు, దివ్యాంగుల శ్రేయస్సు, సామాజిక సంక్షేమానికి సంబంధించి వివిధ కార్యక్రమాలు నిర్వహించబడునని ఆమె తెలిపారు.దివ్యాంగులు, స్వచ్ఛంద సంస్థలు, అన్ని దివ్యాంగ సంఘాల, అసోసియేషన్స్ ప్రతినిధులు, ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో దివ్యాంగుల కోసం ప్రత్యేక సేవలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమాలు, మరియు ఇతర కార్యక్రమాలు నిర్వహించబడనున్నాయని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా లోని సమస్త దివ్యాంగులు, ప్రజలు కలిసి రావాలని, దివ్యాంగుల పట్ల గౌరవం, ప్రేమను పెంపొందించే సంకల్పంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# చిరుమర్తి ఆధ్వర్యంలో చేరికలు



**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబరు 1:** రామన్నపేట మండలంలోని బాచుప్పల, తుర్కపల్లి గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి నేడు నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య వారికి గులాబీ కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు.. అనంతరం సూరారం గ్రామ పంచాయతీ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా బందెల జయశీల పుల్లయ్య ని మరియు తుర్కపల్లి గ్రామ పంచాయతీ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా జూలకంటి ధనమ్మ నర్సింహ అభ్యర్థిత్వాన్ని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అధికారికంగా ప్రకటిస్తూ అభినందనలు తెలియజేశారు.. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పార్టీ నాయకులు సమిష్టిగా పనిచేసి సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన సూచించారు.

## రామన్నపేట సర్పంచ్ అభ్యర్థిగా బిఎస్పి మండల అధ్యక్షులు నకిరేకంటి నరేష్



**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబరు 1:** అభివృద్ధి అడ్డుకునేవారి పై కఠిన చర్యలు తప్పవు జాగ్రత్త!" "ప్రజల్ని మభ్యపెట్టే వాళ్లకు గ్రామంలో స్థానం లేదు."డబ్బు, దబాయింపు ఎలక్షన్‌లో నడవవు ం పట్టుబడితే చర్యలు ఖాయం." "చట్ట విరుద్ధంగా ప్రవర్తిస్తే ఎవరైనా సరేసూటిగా కేసు." "ప్రజాస్వామ్యాన్ని గందరగోళపెట్టే ప్రయత్నం చేస్తే వెంటనే బయటపెడతాం."

నకిరే కంటి నరేష్
సర్పంచ్ అభ్యర్థి రామన్నపేట..

# ఓటు వేసి ఆశీర్వదించండి.. అభివృద్ధిని పరుగులు పెట్టిస్తా

- ఫస్ట్ వార్డ్ మెంబర్ అభ్యర్థి ప్రసాద్



**తొలి అక్షరం/షాబాద్.డిసెంబర్ 01 :** షాబాద్ మండలం కుర్వగూడా గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా నామినేషన్లు దాఖలు కొనసాగుతున్నాయి.గ్రామంలోని మొదటి వార్డ్ సభ్యునిగా ప్రసాద్ అధికారికంగా నామినేషన్ దాఖలు చేశారు. ప్రజాసేవ లక్ష్యంగా ఎన్నికల రంగంలోకి అడుగుపెట్టినట్లు ఆయన తెలిపారు. నామినేషన్ అనంతరం ప్రసాద్ మాట్లాడుతూ...మీ బిడ్డగా మీ ముందుకు వస్తున్నాను. ఓటుతో ఆశీర్వదించండని గ్రామస్తులను కోరారు. గ్రామాభివృద్ధి తన ప్రధాన ధ్యేయమని, సమస్యల పరిష్కారంలో ముందుండి పనిచేస్తానని స్పష్టం చేశారు.అదే విధంగా గ్రామ సర్పంచ్ అభ్యర్థి బంగారుపల్లి వనితను భారీ మెజారిటీతో గెలిపించి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకుందామని పిలుపునిచ్చారు. గ్రామంలో పుట్టి, గ్రామంలోనే పెరిగిన ప్రసాద్‌కు ప్రజల్లో విస్తృతమైన ఆదరణ పొందిన నేతగా గుర్తింపు ఉంది.
పేద ప్రజల సమస్యలు, రైతుల కష్టాలు, యువతలో నిరాశ.. ఈ అన్నింటినీ దగ్గరుండి చూసిన అను భవం తనకు ఉందని ఆయన తెలిపారు. ప్రజల అవసరాలకు దగ్గర గా ఉంటూ, పారదర్శక పాలనను అమలు చేస్తానని హామీ ఇచ్చారు. ఏకపక్ష ధోరణి ప్రదర్శించకుండా ప్రజల సూచనలతో, అందరి నిర్ణ యాలతో ముందుకు సాగుతానని ప్రసాద్ స్పష్టం చేశారు. మీ ఓటుతో ఆదరిస్తే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకుందామని పిలుపునిచ్చారు.

# మంచి మనసున్న వ్యక్తి,సామాజిక బాధ్యతగా సేవలో నిమగ్నమైన మన చందు నాయక్

- ఈసారి కూడా సర్పంచ్‌గా చందు నాయక్ గెలుపు
- పోయినసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నాం ఈ సారి కూడా మళ్ళీ అతన్నే ఎన్నుకుంటాం - మీ నమ్మకాన్ని వమ్ము చేయను



**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 01 :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం ఉప్పరిగడ్డ గ్రామం లో ఎన్నికల వేడి మొదలైంది. పోయినసారి ఎన్నికల్లో చందు నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు గ్రామ ప్రజలు. ఈసారి కూడా అతనికే గ్రామ ప్రజలు పెద్దఎత్తున మద్దతూ తెలుపుతూ అతన్నే సర్పంచ్‌గా గెలిపించుకునేందుకు రెడీ అవుతున్నారు. ఉప్పరిగడ్డ గ్రామం పై పూర్తి అవగాహనా కలిగి ఉన్న నాయకుడిగా గ్రామం అభివృద్ధి కొరకు అహర్నిశలు శ్రమించి గ్రామాన్ని అభివృద్ధి పదంలో ముందుకు తీసుకొచ్చిన నాయకుడిగా చందు నాయక్ కు మంచి పేరుంది. గ్రామం లో ఏ సమస్యలు ఉన్న ముందుండి కొట్లాడి సమస్యను పరిష్కరించే నైపుణ్యం ఉన్న నాయకుడిగా చందు నాయక్ కు పేరుంది. ఈ సందర్భంగా చందు నాయక్ మాట్లాడుతూ ప్రజలు ఎల్లప్పుడూ నాపై నమ్మకం తో ఆశీర్వదిస్తూ నన్ను ముందుకు నడుపుతూ నాకు చెదోడు వాదోడు గా ఉంటూ మీ సమస్యలపై పోరాడి పరిష్కార మార్గం చూపే విధంగా నడుచుకుంటానని ఆశాభావం వ్యక్తం చేశారు. నాకు అవకాశం కల్పిస్తున్నందుకు వారికి ఎప్పుడు కృతజ్ఞుడై ఉంటానని గ్రామ అభివృద్ధి కొరకు పాటుపడుతానని తెలిపారు.

# బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా నేలపట్ల లక్ష్మయ్య

ఒక్క అవకాశం ఇచ్చి చూడండి గ్రామానికి సేవకుడిగా పడి ఉంటా



**తొలి అక్షరం/మాడుగులపల్లి/డిసెంబర్ 2:** మాడుగులపల్లి గ్రామానికి చెందిన పంచాయతీ సర్పంచ్ స్థానానికి బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా నేలపట్ల లక్ష్మయ్య సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా నామినేషన్ పత్రాలు రిటర్నింగ్ అధికారికి అందజేశారు. ఈ కార్యక్రమం లో. మాజీ ఎంపీటీసీ నరేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పుల్లెంల ఏడుకొండలు తదితరులు, పాల్గొన్నారు.

# అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రతి మంగళవారం అన్నదాన కార్యక్రమం

- దాతలు : వాకా చంద్రశేఖర్ రెడ్డి, అరుణ కుమారి, సుపేందర్ రెడ్డి, ప్రసన్న, మోనిష్ రెడ్డి



**తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో సాంబ డిసెంబర్ 01 :** నిజాంపేట్ మున్సిపాలిటీ పరిధిలోని అభయ ఆంజనేయ స్వామి గుడిలో ప్రతి మంగళవారం నిర్వహిస్తున్న మహా అన్నదాన కార్యక్రమం భక్తి పర్వాన్ని తలపిస్తూ అద్భుతంగా సాగుతోంది ఆలయ ప్రాంగణం నిండా 'జై ఆంజనేయ' నినాదాలు మార్మోగుతుండగా భక్తులకు ఎంతో భక్తిశ్రద్ధతో ప్రసాదాన్ని అందించే ఈ సేవ స్థానికులకు విశేష ఆకర్షణగా మారింది దాతలగా ముందుకు వచ్చిన వాకా చంద్రశేఖర్ రెడ్డి, అరుణ కుమారి, సుపేందర్ రెడ్డి, ప్రసన్న, మోనిష్ రెడ్డి మాట్లాడుతూ భక్తుల సేవలో భాగస్వామ్యం కావడం తమకు దైవానుగ్రహంగా భావిస్తున్నామని ప్రతీసారి మరింత ఆదరణతో, మరింత వైభవంతో ఈ మహా అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగిస్తామని అన్నారు గుడి అభివృద్ధికి, భక్తుల అనుభవం మరింత మధురంగా ఉండేందుకు తమ సేవ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని వారు అన్నారు.

# పత్తి కొనుగోళ్లపై అప్రమత్తం

- రైతు ముంచే కటింగ్లకు ప్రభుత్వం కఠిన హెచ్చరికలు.



**తొలిఅక్షరం/ నెక్కొండ మండలం డిసెంబర్ 1 :** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని రెండు సిసిఐ కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ వెముల రాజ్ కుమార్, మార్కెట్ కార్యదర్శి కృష్ణ మీనన్, లు ఆకస్మికంగా పరిశీలించారు. పత్తి సేకరణలో కటింగ్లు–తరుగుల పేరుతో రైతులను ఎవ్వరూ ఇబ్బంది పెట్టకూడదని అధికారులు స్పష్టం చేశారు. కేంద్రాల్లో ఉన్న రైతులు, వ్యాపారుల తొ విడివిడిగా మాట్లాడిన అధికారులు సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కార చర్యలకు సూచనలు జారీ చేశారు. ప్రభుత్వం రైతుల పక్షాన నిలిచి పత్తి కొనుగోలు పారదర్శకంగా జరిగేలా చూస్తుందని, ఎక్కడైనా అక్రమలు జరిగితే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. రైతులకు న్యాయమై నిజమైన రేటు ఇవ్వడం అధికారులు మరోసారి హామీ ఇస్తూ, సిసిఐ కేంద్రాల్లో కొనుగోలు వేగం పెంచాలని సిబందిని ఆదేశించారు. ప్రజా పక్ష ప్రభుత్వంగా, రైతు ప్రయోజనం ముందు వరుసలోనే ఉంటుందని అధికారులు పేర్కొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల బందోబస్తును పరిశీలించిన ఏ.సి,పి.



**తొలి అక్షరం:వలిగొండ, డిసెంబర్, 01 :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అరూరు గ్రామంలో గ్రామపంచాయతీ సర్పంచ్ ఎలక్షన్ నామినేషన్స్ బందోబస్తు గురించి పాల్గొన్న, ఏ సీ పి, మధుసూదన్ రెడ్డి, సీఐ, వెంకటేశ్వర్లు, ఎస్.ఐ, యుగంధర్, కలిసి సిబ్బందితో పర్యవేక్షించారు..

తొలి అక్షరం

మంగళవారం 02 డిసెంబర్ 2025

# మతమంతా గతం.. సామరస్యమే అభిమతం..





- షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే "బక్కని నర్సింలు"
- జర్నలిస్ట్ కేపీ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు అన్నవితరణ
- అయ్యప్ప స్వామికి వైభవంగా పూజలు, నైవేద్యం
- ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం, ప్రముఖ న్యాయవాది కంచి రాజగోపాల్
- కార్యక్రమంలో పాల్గొన్న జర్నలిస్టులు, మిత్రులు..

**తొలి అక్షరం/షాద్ నగర్,డిసెంబర్ 01 :** మతమంతా గతం కావాలి.. సామరస్యమే ప్రతి ఒక్కరి అభిమానం కావాలి.. మతాలు వేరైనా దైవం ఒక్కటే.. భాష ఏదైనా సారాంశం ఒక్కటే.. అని మాజీ ఎమ్మెల్యే, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహులు అన్నారు. షాద్ నగర్ పట్టణంలోని అయ్యప్ప గీతా మందిరంలో జర్నలిస్ట్ ఎండి ఖాజాపాషా (కేపీ) ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు అన్న వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం, ప్రముఖ న్యాయవాది కంచి రాజగోపాల్, యువ నాయకుడు మురళీమోహన్ (అప్పి), స్థానిక జర్నలిస్టులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే బక్కని మాట్లాడుతూ మనిషికి ఏ దానం కూడా సంతృప్తిని ఇవ్వదని, అన్నదానం ఒక్కటే సంతృప్తిని ఇస్తుందని పేర్కొన్నారు. మతాలకు అతీతంగా జర్నలిస్ట్ కెపి చేస్తున్న ఈ సేవ అమూల్యమైనదని ఆయన పేర్కొన్నారు. మతాలు, కులాలు మనిషి తనను తాను క్రమశిక్షణలో పెట్టుకోవడానికి పుట్టాయి తప్ప మనుషులను విడదీసేందుకు కాదని ఆయన అభిప్రాయపడ్డారు. అయ్యప్ప స్వాముల సేవలో పాల్గొనే అవకాశం వచ్చినందుకు సంతృప్తిగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు లష్కర్ ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి రెటికల్ నందీశ్వర్ కోశాధికారి దాస కృష్ణయ్య, మాజీ ఎమ్మెల్యే తో ప్రత్యేక పూజలు చేయించి అనంతరం శాలువాతో సత్కరించారు. భగవద్గీతను కానుకగా అందించారు.

అదేవిధంగా మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం, ప్రభుత్వ న్యాయవాది కంచి రాజగోపాల్, సీనియర్ జర్నలిస్టులు లక్కాకుల రమేష్ కుమార్, శ్రీశైలం, నరసింహ రెడ్డి, రాకేష్, సాయినాథ్ రెడ్డి, కృష్ణ, మహేష్, శంకర్, ఎస్బి బాలు, రవితేజ, షకీల్, రియాజ్, బూర్గుల రమేష్, ప్రవీణ్ యాదవ్, తదితరులు హాజరయ్యారు.

**వైభవంగా పూజలు..** జర్నలిస్ట్ కేపీ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి నైవేద్యం అందించారు. స్వాములు రెటికల్ నందీశ్వర్ స్వామి , ప్రతాప్ రెడ్డి చింటూ స్వామి, రాజా వరప్రసాద్ స్వామి, మల్చాలం మురళీల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు నైవేద్యం సమర్పించి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అయ్యప్ప స్వాములకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టు కేపీ మాట్లాడుతూ గతంలో నందిగామ అయ్యప్ప స్వామి ఆలయంలో అన్న వితరణ కార్యక్రమంలో పాలుపంచుకున్నానని, ప్రస్తుతం నందీశ్వర స్వామి సూచన మేరకు ఈ ఆలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని పేర్కొన్నారు. దైవ సేవలో నిమగ్నమై ఇలాంటి కార్యక్రమాలు చేయడం సంతోషంగా ఉంటుందని అన్నారు. మతాలు వేరైనా దేవుడు ఒకటేనని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

బిజెపి నేత మల్చలం మురళి స్వామి మాట్లాడుతూ మతాలకు అతీతంగా ఇలాంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమని అన్నారు. బీఆర్ఎస్ నేత రాజా వరప్రసాద్ స్వామి మాట్లాడుతూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలలో మొదటి నుంచి పాలుపంచుకుంటూ సమైక్యతను చాటుతున్న జర్నలిస్ట్ కేపీని అభినందించారు. కెపితో పాటు ఆయన కుటుంబ సభ్యులు శ్యామల, సమీర్, హరీష ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా జర్నలిస్టులు లక్కాకుల రమేష్, రంగనాథ్ , సాక్షి శ్రీశైలం, నరసింహారెడ్డి, బాల రాజేష్, నిఘా కృష్ణ, ప్రవీణ్ యాదవ్, బైరమోని మహేష్, శ్రీశైలం, రాకేష్, సాయినాథ్ రెడ్డి, ఎస్ బి బాలు, షకీల్, రియాజ్, వారణాసి జగన్, ఇంజమూరి వెంకటేష్, బూర్గుల రమేష్ , మల్చలం రమేష్, ఎరుపుల నరసింహ రవితేజ, మిత్ర బృందం మురళీమోహన్ ( అప్పి ) తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా హితం కోసం.. విజన్‌తో కదిలిన మహిళా నేత బంగరం పల్లి వనిత

**- ప్రజల నమ్మకమే నా బలం...ప్రజా సేవే నా ఎజెండా - ఆశీర్వదిస్తే... అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటా - బంగరం పల్లి వనిత వెంకటేష్...కుర్వ గూడ సర్పంచ్ అభ్యర్థి - నామినేషన్ దాఖలు చేసిన బంగరం పల్లి వనిత వెంకటేష్**



**తొలి అక్షరం/షాబాద్,డిసెంబర్ 01 :** షాబాద్ మండలంలోని కుర్వ గూడ గ్రామ స్థానిక సంస్థల ఎన్నికలలో నామినేషన్ ప్రక్రియలో భాగంగా సోమవారం బంగరం పల్లి వనిత వెంకటేష్ అధికారికంగా నామినేషన్ దాఖలు వేయడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ...గ్రామ ప్రజల ఆశీర్వాదాలతో సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలు చేయడం జరిగిందన్నారు. తద్వారా అభివృద్ధి లక్ష్యాలతో ముందుకు సాగేందుకు సంకల్పం వ్యక్తం చేశారు. ప్రజల నమ్మకమే నా బలం. ప్రజా సేవే నా ఎజెండా అని స్పష్టం చేసిన వనిత వెంకటేష్, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలన్న ధృడ నిశ్చయంతో ప్రజా బాట పట్టారు. ఆపద వస్తే ఆదుకునే స్వభావం ఆమెది. గ్రామ అభివృద్ధి కోసం మార్పు తీసుకురాగల విజన్ ఉన్న మహిళా శక్తి. ఇప్పటికే గ్రామంలో భారీ మెజార్టీతో గెలిపించేందుకు యువత, మహిళలు, వృద్ధులు, ప్రజలు ఓటు వేసి మద్దతు తెలిపేందుకు సిద్ధంగా ఉన్నారని పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఈ నామినేషన్ సందర్భంగా గ్రామ పెద్దలు, యువత, మహిళలు, అనుచరులు పెద్ద సంఖ్యలో హాజరై మద్దతు తెలియజేయడం ఆమెపై ఉన్న విశ్వాసానికి నిదర్శనంగా మారింది. ప్రజల సమక్షంలో మాట్లాడిన వనిత వెంకటేష్, పారదర్శక పాలన, మౌలిక సదుపాయాల అభివృద్ధి, మహిళల సాధికారత, యువత శ్రేయస్సు వంటి అంశాలను తమ ప్రధాన కార్యసూచిగా ప్రకటించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే విధంగా, ప్రజల అవసరాలకు అనుగుణంగా తొలి ప్రాధాన్యంగా తీసుకుంటానని హామీ ఇచ్చారు. గ్రామంలోని ప్రతి ఒక్కరు గర్వంగా చెప్పుకునేలా అభివృద్ధి చేస్తానని ఆశ భావం వ్యక్తం చేశారు. ఆస్తులు సంపాదించుకోవడానికి కాదు. ప్రజలకు సేవ చేయాలనే నిస్వార్థ ఎజెండాతో బరిలోకి వచ్చానని వనిత వెంకటేష్ స్పష్టం చేశారు. గ్రామ ప్రజల అభిమానం, నమ్మకమే బాధ్యతను తీసుకునే ధైర్యం ఇచ్చిందని పేర్కొన్నారు. మహిళ నాయకత్వంలో గ్రామం ఎలా ఎదగగలదో నిరూపించేందుకు సమాజంలోని ప్రతి వర్గానికీ సమాన అవకాశాలు కల్పించడమే లక్ష్యమని ఆమె తెలిపారు.

## హెచ్ఐవి ని నివారించడంలో యువత పాత్ర కీలకం

# జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రవి రాథోడ్




**తొలి అక్షరం మహబూబాబాద్ బ్యూరో, డిసెంబర్.1 :** హెచ్ఐవి మహమ్మారి నివారించడంలో యువత పాత్ర కీలకమని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రవి రాథోడ్ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం జిల్లా కేంద్రంలోని స్థానిక ఐ.యం.ఏ హాల్ లో నిర్వహించిన కార్యమంలో ఆయన మాట్లాడుతూ హెచ్.ఐ.వి. వ్యాధిగ్రస్తులు అందరూ మందులు క్రమం తప్పకుండా వాడుతూ, పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని, ఆత్మస్థైర్యంతో అన్ని రంగాలలో రాణించాలని తెలిపారు. అంతే కాకుండా విద్యార్థులు, అన్నీ శాఖల సమన్వయంతో ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఈ వ్యాధి నివారణ లో తమ వంతు పాత్ర పోషించాలని పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటి వరకూ వైద్య ఆరోగ్య శాఖ పక్షాన నిర్వహిస్తున్న కార్యక్రమాల పైన వివరించడం జరిగింది హెచ్ఐవి సోకిన తల్లి నుండి బిడ్డకు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, మందులు క్రమం తప్పకుండా తీసుకొని ఏ.ఆర్.టి. సిబ్బందిచే సలహాలను తీసుకొని జీవన ప్రమాణాన్ని పెంచుకోవాలని తెలిపారు. జిల్లా జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస రావు మాట్లాడుతూ ముఖ్యంగా యువత హెచ్ఐవి బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ హెచ్ఐవి టెస్ట్ చేయించుకొని తమ యొక్క హెచ్ఐవి స్థితిని తెలుసుకోవాలని, ఈ సమస్య ఏ ఒక్కరిదో కాదని, ఇది సామాజిక అంశం అని, ప్రజలందరూ భాగస్వాములై గుర్తెరిగి అవగాహన కల్పించాలని కోరారు. జిల్లా ఆసుపత్రుల సమన్వయ కర్త డాక్టర్ చింత రమేశ్ మాట్లాడుతూ వైరస్‌తో జీవిస్తున్న ప్రజలకు వారికి మద్దతు, సంఘీభావం అందించాలని ప్రజలకు అవగాహన కల్పించాలని, పరీక్షలు, చికిత్సను ప్రోత్సహించాలని పేరుకొన్నారు. ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ సంవత్సరం థీమ్ అంతరాయన్ని అధిగమించడం ఎయిడ్స్ ప్రతి స్పందనను మార్చడం అని తెలుపుతూ, జిల్లాలో ఇప్పటివరకు 9511 మందికి హెచ్ఐవియ పరీక్షలు నిర్వహించగ 43 మందికి హెచ్ఐవి వున్నట్లు గుర్తించామని , 5228 మంది గర్భిణీ స్త్రీలను పరీక్షించగా 6 గురు హెచ్ఐవిచ వున్నట్లు గుర్తించమని తెలిపారు. ముగ్గురు గర్భిణీ స్త్రీలకు సుఖ ప్రసవం చేయడం జరిగిందని తల్లి, బిడ్డలకు మందులు అందాయన్నారు. అనంతరం ఎయిడ్స్ డే సందర్భంగా నిర్వహించిన వ్యాస రచన, వకృత్వా, రంగోలి పోటీలలో ని విజేతలకు నగదు బహుమతి, సర్టిఫికేట్ల తో పాటు మెమోంటోలను అతిదుల ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమములో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ లక్ష్మినారాయణ, డాక్టర్ విజయ్, డాక్టర్ శ్రవణ్, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, ఎయిడ్స్ ప్రాజెక్టు సి యెస్ ఓ సారయ్య, సర్వోదయ యూత్ యన్ జి ఓ విహన్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిదులు ఆరోగ్య విద్యా బోధకులు కె వి రాజు, శారధ, డి పి యం ఓలుయెల్లయ్య, వాల్య, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ,టిబి ప్రోగ్రాం మేనేజర్ నీలిమ శ్వేత, అశోక్, వైద్యాధికారులు డాక్టర్ అర్జున్, మౌనిక, సురేశ్, నర్సింగ్ కళాశాల విద్యార్థినులు, అద్యాపకులు, ఐసిటిసి కౌన్సిలర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు తదితరులు పాల్గొన్నారు.

# నిండు నూరేళ్లు వర్ధిల్లాలి





**- షాద్ నగర్ జర్నలిస్ట్ శ్రీకాంత్ జన్మదిన వేడుకలు - హెూటల్ దేవి గ్రాండ్ లో వేడుకలకు హాజరైన టిడబ్ల్యుజేఎఫ్ మీడియా ప్రతినిధులు**

**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 01 :** షాద్ నగర్ జర్నలిస్టు శ్రీకాంత్ జన్మదిన వేడుకలు ఆదివారం సాయంత్రం షాద్ నగర్ పట్టణంలోని దేవి గ్రాండ్ కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక జర్నలిస్టుల మధ్య వైభవంగా జరిగాయి. మీడియా ప్రతినిధులు, స్నేహితులు, జర్నలిస్టుల సంఘం ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ తరఫున శ్రీకాంత్ కు పలువు జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన కేకులు కట్ చేశారు. శాలువాలు కులమాలతో శ్రీకాంత్ ను సత్కరించారు. వేడుకలో మాట్లాడిన రాష్ట్ర నాయకులు జర్నలిస్ట్ కేపీ, ఎలక్ట్రానిక్ మీడియా డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, ప్రధాన కార్యదర్శి సాయినాథ్ రెడ్డి అతిథులు శ్రీకాంత్ జర్నలిజం రంగంలో చేసిన సేవలను ప్రశంసిస్తూ, ఆయన రాసిన కథనాలు ప్రజలకు దగ్గరగా ఉండే అంశాలను స్పష్టంగా ప్రతిబింబిస్తాయని అభినందించారు. శ్రీకాంత్ వ్యక్తిగత జీవితంలో సాధించిన విజయాలు, మీడియా రంగంలో ఉన్న అనుభవం తదితర విషయాలపై పలువురు గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసిన శ్రీకాంత్, అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ, ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చే మరిన్ని నిర్మాణాత్మక కథనాలను అందించేందుకు కట్టుబడి ఉంటానని పేర్కొన్నారు.

ఈ వేడుకలో జర్నలిస్టులు రాకేష్, ఆంజనేయులు గౌడ్, వార్త సురేష్, సాయినాథ్ రెడ్డి, క్రిష్ణ, శ్రీనివాస్, కాజాసోయల్, షకీల్, ఆవుల రమేష్, రియాజ్, మల్లేష్, రామ్ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగో వార్డ్ అభ్యర్థిగా

# బేగరి నర్సమ్మ నామినేషన్

**- సబ్బండ వర్గాలకు న్యాయం అందించడమే ప్రధాన ఎజెండా.**

**- మీ ఓటుతో దీవించండి... అభివృద్ధి నా బాధ్యత.**



**తొలి అక్షరం/షాబాద్,డిసెంబర్ 01 :** షాబాద్ మండలం కుర్వగూడ గ్రామంలోని నాలుగో వార్డులో ప్రజా సేవ పట్ల నిబద్ధతతో ముందుకు వచ్చిన బేగరి నర్సమ్మ అధికారికంగా నామినేషన్ దాఖలు చేశారు. ప్రజలతో కలసిమెలసి గ్రామాభివృద్ధిని సాధించాలనే సంకల్పంతో రంగంలోకి దిగిన నర్సమ్మ, స్థానిక సమస్యలను దగ్గరుండి పరిశీలించి, పరిష్కార మార్గాలను రూపొందించేందుకు కట్టుబడి ఉంటానని తెలిపారు. గ్రామ ప్రగతిని వేగవంతం చేయడానికి, ప్రతి కుటుంబం అభివృద్ధి ఫలాలను అందుకోవడానికి, అందరి మద్దతు అవసరమని బేగరి నర్సమ్మ పేర్కొన్నారు. మీ ఆశీర్వాదం మా బలం.. మీ ఓటు మా భవిష్యత్తు నిర్ణయించేలా ప్రజలను ఆకట్టుకునేలా పిలుపునిచ్చారు. అదే విధంగా, గ్రామ సర్పంచ్ అభ్యర్థి బంగారు పల్లి వనితక్క విజయం సాధించేందుకు సంఘటితంగా ముందుకు రావాలంటూ అభ్యర్థించారు . మన గ్రామ ప్రగతి పథం అభివృద్ధి దిశలో సాగేందుకు, నాయకత్వం బలపడేందుకు వనితక్కను భారీ మెజార్టీతో గెలిపిద్దామని నర్సమ్మ తెలిపారు. అభివృద్ధి ఒక్కరికి పరిమితం కాదు. అందరికీ అందేలా మా పథం అంటూ నర్సమ్మ తన సంకల్పాన్ని బహిర్గతంగా వెల్లడించారు.

# 2 వార్డ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు వేసిన బంగారు పల్లి మానమ్మ

**- బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బంగారం పల్లి మానమ్మ**



**తొలి అక్షరం/షాబాద్,డిసెంబర్ 01 :** షాబాద్ మండలం కుర్వగూడ గ్రామానికి చెందిన బంగారం పల్లి మానమ్మ రెండో వార్డ్ పదవికి అధికారికంగా నామినేషన్ దాఖలు చేశారు. అభ్యుదయ భావాలు కలిగిన నేతగా అందరికీ సుపరిచితురాలుగా పేరుపొందిన మహిళ నేత. మార్పు కోసం కృషి చేసేందుకు వార్డు అభ్యర్థిగా బరిలోకి దిగానని పేర్కొన్నారు. మార్పు రావాలంటే బంగారం పల్లి వనితక్కను గెలిపించుకోవాల్సిందేనని స్పష్టం చేశారు. సామాజిక స్పృహ కలిగిన మహిళా నేత. సబండ వర్గాలకు సంపూర్ణ న్యాయం అందించేందుకు నీ ముందుకు వచ్చారు. మహెూన్నతమైన ఆలోచనలతో ప్రజా సమస్యలను తీర్చేందుకు కదిలిన మహిళా శక్తి. అలాంటి నేతను గెలిపించుకొని , అందరికీ సమన్వయం దక్కేల కృషి చేయాలని పిలుపునిచ్చారు. మీ ఓటు మీ భవిష్యత్తును నిర్ణయిస్తుంది. సమర్థవంతమైన మహిళ నేతను మద్దతు తెలిపి గ్రామానికి వెలుగులు పంచాలని ఆకాంక్షించారు.

# నామినేషన్ కార్యక్రమాలను పరిశీలించిన చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి



**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 1:** రామన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన క్లస్టర్ సెంటర్లో జరుగుతున్న ఎన్నికల నామినేషన్ కార్యక్రమాన్ని చౌటుప్పల్ ఆర్డీవో పరిశీలించినారు ఆయన వెంటరామన్నపేట తహసిల్దార్ లాల్ బహదూర్ శాస్త్రి అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఆశీర్వదించండి రామన్నపేటను అభివృద్ధి చేస్తా

**- గరిక సత్యనారాయణ - రామన్నపేట సర్పంచ్ అభ్యర్థి**



**రామన్నపేట డిసెంబర్ 1 :** రామన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గరిక సత్యనారాయణ ప్రచార కార్యక్రమం నిర్వహించినారు. ఒక్కసారి రామన్నపేట సర్పంచ్ గా అవకాశం కల్పిస్తే రామన్నపేట ను అభివృద్ధి చేస్తానని తెలిపినారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మమ్మద్ జమీరుద్దీన్ బొడ్డు సురేందర్ రావు శివ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ దాఖలు వేసిన పదో వార్డు అభ్యర్థిగా బాలరాజ్

**- మీ ఓటుతో దీవించండి... అభివృద్ధి నా బాధ్యత.**



**తొలి అక్షరం/కొందుర్గు, డిసెంబర్ 01 :** కొందూరు మండల పరిధిలోని పదవ వార్డు సభ్యుడిగా బాలరాజ్ నామినేషన్ దాఖలు వేశారు. భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. గ్రామం వికాసం చెందాలంటే సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకోవాల్సిన బాధ్యత మీపై ఉందని స్పష్టం చేశారు. ఆదరించి అక్కున అక్కున చేర్చుకోండి. ప్రగతి పథం నా బాధ్యత . ఓటుతో మీ మద్దతు తెలపాలని అభ్యర్థించారు. అభివృద్ధి ఒక్కరికి పరిమితం కాదు. అందరికీ అందేలా మా పథం అంటూ బాలారాజ్ తన సంకల్పాన్ని బహిర్గతంగా వెల్లడించారు.

# ప్రముఖ రచయిత, కవి, హార్మల్ రవి ప్రకాష్ కు సేవరత్న అవార్డు 2025 ఎంపిక..




**తొలి అక్షరం/షాద్ నగర్,డిసెంబర్ 01 :** ప్రముఖ కవి, రచయిత, విద్యావేత్త శ్రీ హార్మాన్ రవి ప్రకాష్ కు భారత రాజ్యాంగ దినోత్సవం ముగింపు ఉత్సవాల సందర్భంగా సేవా రత్న అవార్డు 2025 ఎంపిక చేసినట్టు తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 6వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్ నగరం ఆబిడ్స్ లోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంలో రాజ్యాంగ దినోత్సవ ముగింపు ఉత్సవాలను పురస్కరించుకొని ఈ అవార్డును ప్రధానం చేస్తారని తెలిపారు. శ్రీ హర్మల్ రవి ప్రకాష్ కవి, రచయిత, విద్యావేత్త మరియు గ్రామీణ నిరుపేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తూ నిర్విరావంగా సేవలందిస్తున్నారు. నిరుపేద విద్యార్థులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ ప్రస్తుతం షాద్నగర్‌లోని వివేకానంద పాఠశాల కరస్పాండెంట్ గా విధులు నిర్వహిస్తు న్నారు. గ్రామీణ ప్రాంతంలోని నిరుపేద విద్యార్థులు చదువుకోవాలని ఉద్దేశంతో విద్యార్థులకు విద్యాభివృద్ధికై ఎనలేని కృషి చేస్తున్నారు.తాను పుట్టిన గ్రామంలో అందరూ చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని తన ఆశయమని వివరించారు.

## విస్సంపల్లిలో కాంగ్రెస్ జోరు.. ఐ కమాండ్ ఆశీస్సులతో నామినేషన్ దాఖలు



**తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) డిసెంబర్ 1 :** డోర్నకల్ నియోజకవర్గంలో సోమవారము రాజకీయ వేడి పెరిగింది. ముఖ్యంగా చిన్న గూడూరు మండలంలోని విస్సంపల్లి గ్రామం కాంగ్రెస్ జెండాలతో సందడి చేసినట్టే కనిపించింది. ఉదయం మొదలుకొని గ్రామ వీధుల్లో ర్యాలీ హోరెత్తింది. కారణం సర్పంచ్ నామినేషన్. డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచందర్ నాయక్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి ఆశీస్సులతో,నియోజకవర్గ యూత్ అధ్యక్షులు శాగంటి సందీప్ సతీమణి శ్రీమతి మదాసు చైతన్య కాంగ్రెస్ తరఫున సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ కేంద్రానికి వెళ్తున్న సమయంలో గ్రామంలోని మహిళలు, యువత, పెద్దలు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొని కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ "గ్రామాభివృద్ధి కోసం యువత ముందుకు రావాలి.. విస్సంపల్లిలో కాంగ్రెస్ గెలుపు ఖాయమే" అని ధీమా వ్యక్తం చేశారు. యువ నాయకత్వం గ్రామాలను బలంగా మార్చగల శక్తి తమ పార్టీకే ఉందన్నారు. అభ్యర్థి మాట్లాడుతూ యూత్‌కు కాంగ్రెస్ ఆశ్రయం ప్రజలు ఇచ్చే ప్రతి ఆశకు న్యాయం చేస్తాం" అని సంకల్పం వ్యక్తం చేసింది. ర్యాలీలో పాల్గొన్న స్థానికులు కూడా కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుపై నమ్మకం వ్యక్తం చేశారు. ఈ నామినేషన్‌తో విస్సంపల్లి గ్రామంలో కాంగ్రెస్ మరోసారి బలం చాటుకునేలా రాజకీయ వాతావరణం మారిందని పార్టీ నాయకులు భావిస్తున్నారు.యః కార్యక్రమములో గ్రామ నాయకులు శాగంటి శ్రీను,మక్క శ్రీనివాస్, కొమ్ము మధు, శాగంటి నర్సింహ, శాగంటి ప్రభాకర్, కంచనపల్లి బాబు, బొమ్మ వెంకయ్య, చంద్రయ్య, ఎల్లయ్య,శాగంటి వీరన్న,విజయ్.తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడు వి.అమర్నాథ్ కి (వరంగల్) సన్మానం

**- ప్రైవేట్ టీచర్ల ఆత్మీయ సమావేశంలో ప్రతిభకు అరుదైన పురస్కారం**



**తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) డిసెంబర్ 1 :** నిబద్ధత నిస్వార్థ సేవలకు గుర్తింపునిస్తూ, వరంగల్ జిల్లాకు చెందిన ప్రముఖ ఉపాధ్యాయులు పున్నెల్ ఏకశిలా అకాడమిక్ కో ఆర్డినేటర్ గా కొనసాగిస్తున్న వి.అమర్నాథ్ కి ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డును అందుకున్నారు.ఆదివారం వరంగల్ లో నిర్వహించిన తెలంగాణ ప్రైవేట్ ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఈ ప్రతిభా పురస్కారానికి వేదికైంది.గత 15 సంవత్సర కాలంలో ప్రైవేట్ ఉపాధ్యాయులుగా విద్యారంగానికి ఆయన అందించిన ఉత్తమ సేవలకు గాను ఈ గౌరవప్రదమైన అవార్డును ప్రదానం చేశారు.అవార్డు అందుకున్న అనంతరం వి.అమర్నాథ్ వేదికపై మాట్లాడుతూ. తనను గుర్తించి, ఈ అరుదైన సన్మానాన్ని అందించినందుకు తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరమ్ రాష్ట్ర నాయకులు ఎండి షబ్బీర్ ఆలీ కి, శ్రీ సునీల్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అంతేకాకుండా, ఈ విజయానికి తోడ్పడిన తన సహచరులకు, మద్దతుదారులకు మరియు విద్యార్థులకు పేరు పేరున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, విద్యార్థుల భవిష్యత్తు కోసం తన సేవలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు. పున్నెల్ ఏకశిల స్కూల్ చైర్మన్ జి తిరుపతి రెడ్డి ప్రిన్సిపాల్ ఎండి బాబా వైస్ ప్రిన్సిపాల్ కే శ్రీనివాస్ అమర్నాథ్ ని అభినందించారు.మరియు ఈ సమావేశంలో రాష్ట్రం నలుమూలల నుండి హాజరైన ప్రైవేట్ ఉపాధ్యాయులు అమర్నాథ్ ని అభినందించారు.

## బాచుపల్లిలో ఇంటర్ విద్యార్థిని బలవన్మరణం..

హైదరాబాద్: హైదరాబాద్‌లోని బాచుపల్లిలో విషాదం చోటుచేసుకున్నది. ఓ ప్రైవేట్ కాలేజీలో ఇంటర్ చదువుతున్న విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్నది. మహబూబ్‌నగర్ జిల్లా మక్తల్‌కు చెందిన వర్షిత (16) బాచుపల్లిలోని శ్రీ చైతన్య కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నది. తానుంటున్న హాస్టల్ గదిలో వర్షిత ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడింది.
గమనించిన హాస్టల్ నిర్వాహకులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం దవాఖానకు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.

# డ్రై ఫ్రూట్స్ శక్తిని పెంచుతాయి





**- షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"**

**- డ్రై ఫ్రూట్ హౌజ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**తొలి అక్షరం/షాద్ నగర్,డిసెంబర్ 01 :** డ్రై ఫ్రూట్స్ శక్తిని పెంచుతాయి జీర్ణక్రియను మెరుగుపరుస్తాయనీ షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ తెలిపారు. షాద్ నగర్ పట్టణంలోని పరిగి రోడ్డులో గల డ్రై ఫ్రూట్ హౌజ్ నూతన షాపును లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డ్రైఫ్రూట్ హౌస్ నిర్వాహకులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా షాపు ప్రారంభోత్సవం పురస్కరించుకొని ఆయన మీడియాతో మాట్లాడారు. డ్రై ఫ్రూట్ మన ఆరోగ్యం అంత జీవితానికి దోహదపడతాయని అన్నారు. అవసరమైన విటమిన్లు, ఖనిజాలు మరియు యాంటీఆక్సిడెంట్లు అందిస్తాయనీ ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి మరియు కడుపులో మంటను ఎదుర్కోవడంలో సహాయపడతాయన్నారు.
అనేక రకాల డ్రైఫ్రూట్స్ మనిషి ఆరోగ్యం మతమైన జీవితంలో పాలుపంచుకుంటాయని ఇలాంటివి తినడం ద్వారా మరింత ఆరోగ్యం మెరుగుపడుతుందని అన్నారు. షాద్ నగర్ లో ఇక్కడి ప్రాంత ప్రజల కోసం ఇంత పెద్ద షాపును ఏర్పాటు చేసి రకరకాల డ్రైఫ్రూట్ నాణ్యమైన ధరకు నాణ్యతగా విక్రయించడం సంతోషించేదగ్గ విషయమని యజమానులను అభినందించారు.
ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్ బాబర్ జర్నలిస్ట్ కేపీ, గిరిజన ఆదివాసీ కోఆర్డినేటర్ రఘునాయక్ సీనియర్ నాయకులు అగ్గనూర్ బస్వం మహమ్మద్ ఇబ్రహీం, రాజు నాయక్, ముబారక్ అలీ ఖాన్, ఖదీర్, మాధవ యాదవ్, మహబూబ్, తదితరులు పాల్గొన్నారు.

# యువత ఉపాధి మార్గాలు అన్వేషించాలి..







**- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**- 9కే వైన్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే..**


**తొలి అక్షరం/షాద్ నగర్,డిసెంబర్ 01 :** యువత మార్గాలను అన్వేషించి ఉపాధి దిశగా నిలదొక్కుకోవాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్ నగర్ పట్టణంలో 9కే వైన్స్ ను సోమవారం ఆయన ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా యువకులు వ్యాపారాల వైపు ముందడుగు వేయడం సంతోషకరమని అన్నారు. చేసే వృత్తిని నిబద్ధతతో చేసి గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు.
ఈ సందర్భంగా వైన్స్ యజమానులు రాణా, జట్టా మహేందర్ తదితరులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ప్రారంభోత్సవం పురస్కరించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే శంకర్ పాలుపంచుకున్నారు.
ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్ బాబర్ జర్నలిస్ట్ కేపీ, గిరిజన ఆదివాసీ కోఆర్డినేటర్ రఘునాయక్ సీనియర్ నాయకులు అగ్గనూర్ బస్వం మహమ్మద్ ఇబ్రహీం, రాజు నాయక్, ముబారక్ అలీ ఖాన్, ఖదీర్, మాధవ యాదవ్, మహబూబ్, తదితరులు పాల్గొన్నారు.

# జీహెచ్ఎంసీ విస్తరణ ఆర్డినెన్స్‌లకు గవర్నర్ ఆమోదం




హైదరాబాద్ మహానగర పాలక సంస్థ (జీహెచ్ఎంసీ) విస్తరణకు సంబంధించిన రెండు కీలక ఆర్డినెన్స్‌లకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు. తెలంగాణ క్యాబినెట్ నవంబర్ 25న ఆమోదించిన మున్సిపల్ చట్ట సవరణ, విస్తరణ ఆర్డినెన్స్‌లకు గవర్నర్ సోమవారం ఆమోద ముద్ర వేశారు. ఫలితంగా ప్రభుత్వం ప్రతిపాదించిన ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న 27 మున్సిపాలిటీలు, కార్పోరేషన్లను జీహెచ్ఎంసీలో విలీనం చేసే ప్రక్రియ వేగవంతం కానుంది. హైదరాబాద్ మహా నగరానికి మణిహారంలాంటి ఔటర్ రింగు రోడ్డు లోపల ఉన్న మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లను గ్రేటర్ హైదరాబాద్‌లో విలీనంతో ఉత్కంఠ వీడింది. రెండేళ్ల కాలంగా ఉన్న విలీన ప్రతిపాదనలను కార్యరూపంలోకి తీసుకువచ్చిన సర్కార్.. ఔటర్ వరకు విస్తరించి 2వేల చదరపు కిలోమీటర్ల విశాలమైన నగరంగా గ్రేటర్ పరిధిని ఏర్పాటు చేసింది.
ఇప్పటికే 51 శివారు గ్రామాలను మున్సిపాలిటీల్లో విలీనం చేయగా ఇక అన్ని పురపాలికలను గ్రేటర్‌లో కలిపేయడంతో ఔటర్ రింగు రోడ్డు వరకు జీహెచ్ఎంసీగా మారనుంది. 650 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న గ్రేటర్‌ను 2వేల చదరపు కిలోమీటర్లకు విస్తరించడంతో ఇప్పుడు గ్రేటర్ జనాభా సుమారు మూడింతలు పెరగనుంది. అంటే గ్రేటర్ పరిధిలో 2కోట్ల జనాభా ఉండనుంది. జీహెచ్ఎంసీ, మున్సిపాలిటీ యాక్టులో సవరణలు చేసిన సర్కాం... ఔటర్ పరిధిలో విస్తరించి ఉన్న 7 కార్పొరేషన్లు, 20 మున్సిపాలిటీలతో కలిపి మహానగర పాలికను విస్తరించింది.
ప్రస్తుతం విస్తీర్ణం పరంగా ఢిల్లీ, బెంగుళూరు మున్సిపాలిటీల తర్వాతి స్థానంలో హైదరాబాద్ ఉంది. తాజా విలీనం పూర్తి అయితే ఇకపై దేశంలోనే అతిపెద్ద మున్సిపాలిటీగా గ్రేటర్ హైదరాబాద్ మారనుంది. 1,400 చదరపు కిలోమీటర్లతో ఢిల్లీ మొదటి స్థానంలో ఉండగా, ఆ తర్వాత 742 చదరపు కిలోమీటర్లతో బెంగుళూరు నగరపాలిక ఉంది.
తాజాగా 27 పురపాలికలను కూడా జీహెచ్ఎంసీలో విలీనం చేయడంతో పరిధి 2వేల చదరపు కిలోమీటర్లకు చేరుతుందనే అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే మున్సిపల్ శాఖను ఔటర్ లోపల, ఔటర్ బయట ఉన్న ప్రాంతాలుగా విభజించి ఇద్దరు మున్సిపల్ సెక్రటరీలను నియమించింది. తాజా ఆమోదంతో గ్రేటర్‌లోనే ఔటర్ లోపల ఉన్న మున్సిపాలిటీలు భాగం కానున్నాయి.

# బైపాస్‌కు భయపడొద్దు.. గుండె భద్రతే ముఖ్యం



వయసుతో సంబంధం లేకుండా ఈ మధ్యకాలంలో యుక్త వయసు వారే ఎక్కువగా గుండెపోటుతో మృత్యువాత పడుతున్నారు. చికిత్స తీసుకోని వారి పరిస్థితి అలా ఉంచితే.. స్టెంట్లు వేయించుకుని, బ్లాక్స్‌ను తొలగించుకున్న రోగులు సైతం గుండెపోటు మరణాలకు గురవుతుండటం బాధాకరం. కొంతమంది రోగులు, వారి కుటుంబ సభ్యులు గుండె ఆపరేషన్ అంటేనే భయపడిపోతారు. అలాంటి వారు ఎక్కువగా యాంజియోప్లాస్టీ ద్వారా స్టెంట్ వేయించుకునేందుకే ఇష్టపడతారు. ఈ క్రమంలో కొంతమంది రోగులు ఒకటి కంటే ఎక్కువ సార్లు కూడా స్టెంట్లనే వేయించుకుంటారు. మరి ఈ స్టెంట్లు గుండె ఆరోగ్యాన్ని ఎంతవరకు కాపాడతాయి? ఎలాంటి సందర్భంలో యాంజియోప్లాస్టీ చికిత్స మంచి ఫలితాలను ఇస్తుంది? బైపాస్ సర్జరీ ఏ సందర్భంలో చేయించుకోవాలి? తదితర అంశాలను నేటి ఊపిరిలో తెలుసుకుందాం. అమెరికన్ మార్గదర్శకాల ప్రకారం.. మూడు ఆర్టరీ సమస్యలు, దయాబెటిస్, లెఫ్ట్‌మెన్ డిసీజ్ ఉన్నవారికి బైపాస్ ఉత్తమం. సీఏబీజీ ద్వారా మంచి ఫలితాలు ఉండటంతోపాటు భవిష్యత్తులో గుండెపోటు వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయి. గుండెకు రక్తాన్ని సరఫరా చేసే రక్తనాళాల్లో అవరోధాలు ఏర్పడినప్పుడు గుండెపోటు వస్తుంది. కొన్ని సందర్భాల్లో గుండెపోటు కారణంగా కార్డియాక్ అరెస్ట్ ఏర్పడి రోగి అకస్మాత్తుగా మృత్యువాత పడతాడు. అయితే ఈ రక్తనాళాల్లో ఏర్పడిన అవరోధాలను అంటే బ్లాక్స్‌ను తొలగించేందుకు సాధారణంగా రెండు రకాల చికిత్సా పద్ధతులను అవలంబిస్తారు. ఒకటి యాంజియోప్లాస్టీ, రెండు బైపాస్ సర్జరీ. ఈ రెండు చికిత్సా పద్ధతులు రోగి ఆరోగ్య పరిస్థితులపై ఆధారపడి ఉంటాయి.

**బ్లాక్స్ అంటే..** మనిషి గుండె యంత్రం లాంటిది. ఒక యంత్రం పనిచేయాలంటే ఇంధనం ఎలా అవసరమో.. గుండె పనిచేయడానికి ఆక్సిజన్, న్యూట్రిషన్స్ అవసరం. గుండెకు కావల్సిన ఆక్సిజన్, న్యూట్రిషన్స్ రక్తం ద్వారా అందుతుంది. సహజంగా ప్రతి హార్ట్ బీట్‌కి గుండెకు రక్తం సరఫరా అవుతుంది. గుండె నిమిషానికి 72 సార్లు కొట్టుకుంటుంది. ఈ క్రమంలో నిమిషానికి 72 సార్లు గుండె నుంచి కరోనరీ ధమనుల ద్వారా గుండె కండరాలకు రక్తం సరఫరా అవుతుంది. అదే సమయంలో గుండె నుంచి శరీరానికి బృహద్ధమని ద్వారా రక్తం సరఫరా అవుతుంది. గుండె కొట్టుకుంటుంటే నిమిషానికి 5 లీటర్ల చొప్పున రక్తం శరీరానికి సరఫరా అవుతుంది. గుండెకు రెండు కరోనరీ ధమనుల ద్వారా రక్తం సరఫరా అవుతుంది. అందులో ఒకటి ఎడమ కరోనరీ ధమని. ఇది పెద్దగా ఉంటుంది.
ఈ ధమని మళ్లీ రెండుగా విడిపోతుంది. అందులో ఒకటి గుండె ముందుభాగానికి రక్తాన్ని సరఫరా చేస్తుంది. మరొకటి గుండె ఎడమ భాగానికి రక్తాన్ని అందిస్తుంటుంది. కుడి ధమని మాత్రం గుండె కుడి భాగానికి రక్తాన్ని సరఫరా చేస్తుంది. ఈ రెండు కరోనరీ ధమనుల్లో కొవ్వు పేరుకుపోవడం వల్ల పూడికలు ఏర్పడినప్పుడు రక్త ప్రసరణ తగ్గుతుంది. ఈ విధంగా గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ధమనుల్లో రక్తప్రసరణ జరగకుండా పూడికలు ఏర్పడటాన్నే బ్లాకేజ్ లేదా బ్లాక్‌లు అంటారు. ఇలా బ్లాక్‌లు ఏర్పడినప్పుడు గుండెకు రక్తసరఫరా సరిగ్గా జరగకపోవడంతో ఆక్సిజన్ సరఫరా మందగిస్తుంది. దీని వల్ల గుండెపోటు వస్తుంది.

**బ్లాకేజ్ లక్షణాలు**
ఛాతీ ఎడమ భాగంలో నొప్పి.
ఎడమ భుజం లేదా ఎడమ చేయి లాగడం లేదా నొప్పిగా ఉండటం.
ఛాతీ మధ్య బాగంలో నొప్పి రావడం.
కడుపు పైభాగంలో ఆయాసంగా అనిపించడం.
కింది దవడ వద్ద నొప్పి.
గొంతులో ఏదో ఇరుక్కున్నట్లు అనిపించడం
నిర్ధారించే పరీక్షలు (ఈసీజీ)
ట్రెడ్ మిల్ పరీక్ష లేదా ఎక్సర్‌సైజ్ ఈసీజీ ద్వారా గుర్తించవచ్చు
ఇకో కార్డియోగ్రఫి కరోనరీ యాంజియోగ్రామ్ ద్వారా బ్లాక్‌లను గుర్తించవచ్చు. దీని ద్వారా 100 శాతం నిర్ధారణ జరుగుతుంది.

**యాంజియోప్లాస్టీ అంటే..** కొవ్వు లేదా రక్తం గడ్డ కట్టడం వల్ల మూసుకుపోయిన గుండెకు రక్తం సరఫరా చేసే రక్తనాళాన్ని (ధమని) తెరవడానికి ఉపయోగించే వైద్య ప్రక్రియనే యాంజియోప్లాస్టీ అంటారు. ఈ పద్ధతిలో ఒక సన్నని గొట్టం (కాథెటర్) ద్వారా రక్తనాళంలోకి చిన్న బెలూన్‌ను పంపించి, దాన్ని ఉబ్బించి రక్త ప్రవాహాన్ని సరిచేస్తారు. అంటే బెలూన్‌ను ఉబ్బించడం వల్ల మూసుకుపోయిన రక్తనాళం తెరుచుకుంటుంది. దీనినే 'ధమని విస్తరణ' లేదా 'రక్తనాళ విస్తరణ' అని కూడా అంటారు. ఈ రక్తనాళం మళ్లీ మూసుకుపోకుండా ఉండేందుకు ఒక స్ప్రింగ్‌లాంటి పరికరాన్ని అమరుస్తారు. దానినే 'స్టెంట్' అంటారు. ఛాతీలో నొప్పి వచ్చిన మొదటి ఆరు గంటల్లో ఈ యాంజియోప్లాస్టి చేయించుకుంటే మంచి ఫలితాలు ఉంటాయి. అయితే అన్ని సందర్భాలలో యాంజియోప్లాస్టీ చేయడం సరికాదు. చాలామంది రోగులు, వారి కుటుంబ సభ్యులు బైపాస్ సూచనలు ఉన్నప్పుడు కూడా స్టెంట్ వేయమని వైద్యులను కోరుతుంటారు. రోగి బంధువులు మెడికల్ పరంగా కాకుండా ఎమోషనల్‌గా నిర్ణయాలు తీసుకోవడం మంచిది కాదు.

**యాంజియోప్లాస్టీ ఎప్పుడంటే..**
ఒకే ధమని (రక్తనాళం)లో బ్లాక్స్ ఉంటే యాంజియోప్లాస్టీ ద్వారా స్టెంట్ వేయవచ్చు.
యుక్తవయసు వారిలో కొవ్వు స్థాయిలు తక్కువగా ఉండి, షుగర్ లేని వారికి స్టెంట్ వేయవచ్చు.
హార్ట్ పంపింగ్ చక్కగా ఉంటే అంటే (ఇంజెక్షన్ ఫ్రాక్షన్) సాధారణంగా ఉన్న వారిలో యాంజియోప్లాస్టీ చేయవచ్చు.
లెఫ్ట్‌మెన్ డిసీజ్ లేకుండా ఉన్న వారికి కూడా యాంజియోప్లాస్టీ సూచించవచ్చు.

**బైపాస్ అంటే..** సాధారణంగా బైపాస్ అంటే ఒక మార్గానికి మరో ప్రత్యామ్నాయ మార్గం అని అర్థం. అయితే గుండెకు సంబంధించిన రక్తనాళాలు మూసుకుపోయినప్పుడు వాటికి ప్రత్యామ్నాయంగా మరో మార్గాన్ని ఏర్పాటు చేయడమే బైపాస్ సర్జరీ. ఈ శస్త్రచికిత్సలో రక్తనాళాల్లో ఏర్పడిన బ్లాక్‌ను తీయకుండా కొత్తగా మరో మార్గం ద్వారా రక్తప్రసరణను మళ్లిస్తారు. సాధారణంగా ఒకే రక్తనాళంలో బ్లాక్ ఉంటే స్టెంట్ వేస్తారు. అది కూడా రెండు సెంటీమీటర్ల లోపు పొడవు ఉంటే మాత్రమే స్టెంట్ వేయడానికి వీలుంటుంది. రక్తనాళం ప్రారంభంలో (ఆస్టియల్ స్టెనోసిస్) బ్లాక్ ఉంటే స్టెంట్ వేసే అవకా శం ఉండదు. అంతేకాకుండా క్రానిక్ టోటల్ అక్లూషన్ (రక్తనాళం మొత్తం బ్లాక్ కావడం) అయితే కూడా స్టెంట్ వేయడానికి అనుకూల త చాలా తక్కువ. ఈ సందర్భాలలో బైపాస్ సర్జరీ చేయాల్సిందే!

**ఎక్కువ బ్లాక్‌లు ఉంటే..** గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ధమనుల్లో 50 శాతం పూడికలు ఏర్పడితే ఛాతీ నొప్పి, ఇతర వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి. మూడు ధమనుల్లో బ్లాక్స్ ఏర్పడితే దానిని ట్రిపుల్ వెసల్ డిసీజ్ అంటారు. ఈ మూడు ధమనుల్లో కూడా 70 శాతం కంటే ఎక్కువ బ్లాకేజస్ ఉండి, ఎడమ ప్రధాన ధమనిలో 50 శాతం కంటే ఎక్కువ బ్లాక్‌లు ఉండి.. రోగికి ఛాతీ నొప్పి వచ్చినప్పుడు బైపాస్ సర్జరీ అవసరం ఏర్పడుతుంది.

**ఈ రెండు సందర్భాలలో..** బైపాస్ సర్జరీని బ్లాక్‌లు ఏర్పడినప్పుడే కాకుండా గుండెపోటుతోపాటు వీఎస్‌డీ (మెకానికల్ కాంప్లికేషన్స్) వంటి క్లిష్ట పరిస్థితులు ఏర్పడినప్పుడు, ఎడమ కవాటం లీకైనప్పుడు, వాల్వు లీకైనప్పుడు (మైట్రల్ రిగర్జిటేషన్), లెఫ్ట్ వెంట్రిక్లర్ ఎన్యూరిజం వచ్చిన సందర్భాల్లో కూడా బైపాస్ చేస్తారు.

# నిర్లక్ష్యం చేస్తే.. వెన్నుపోటే



**వెన్నునొప్పి.. ఆధునిక జీవనశైలితో అవినాభావ సంబంధం కలిగి ఉన్నది. ఈ నొప్పి.. ఒకచోట తీరికగా కూర్చోనివ్వదు. నిమ్మళంగా నిలబడనివ్వదు కూడా. ప్రశాంతంగా పడుకోనివ్వదు. వెన్నులో వణుకు పుట్టిస్తుంది. దానిని ఢీకొట్టే ప్రయత్నం చేయకుండా భయపడితే మాత్రం వెన్నుకు పోటు తప్పదు. సున్నితమైన.. బాధాకరమైన వెన్నునొప్పి ఎందుకొస్తుంది? లక్షణాలేంటి? చికిత్స ఏంటి? తెలుసుకుందాం. వెన్నునొప్పి అనగానే ఏం చేస్తాం? సమయం లేకనో.. సమస్య చిన్నదేగా అనే ఉద్దేశంతోనో వెన్నునొప్పి సమస్యను సీరియస్‌గా తీసుకోం. ఉపశమనం కోసం పెయిన్ కిల్లర్ టాబ్లెట్స్, పెయిన్ రిలీవింగ్ ఆయింట్‌మెంట్స్ వాడుతుంటాం. కానీ కొందరిని ఇది దీర్ఘకాలికంగా వేధిస్తుంటుంది. అలర్ట్‌గా ఉంటే దీనికి శాశ్వత పరిష్కారం చూపించవచ్చు.**

### ఎందుకు వస్తుంది?

ఉరుకులు పరుగులతో సాగే ఆధునిక జీవితంలో చాలామందికి వెన్నునొప్పి సమస్య ఎదురవుతున్నది. వీపు దిగువ భాగంలో కండరాలు విపరీతంగా అలసిపోవడంతో వెన్ను నొప్పి మొదలవుతుంది. వీపు కింది భాగంలో ఉండే అనేక కండరాలు.. లిగమెంట్స్ వెన్నుపూసలకు అతుక్కొని ఉంటాయి. ఇవి మొత్తం వెన్నుని వీపు మధ్యలో నిలబెడుతాయి. కూర్చున్నప్పుడు.. నిలబడ్డప్పుడు.. పనిలో ఉన్నప్పుడు ఆ కండరాలు విపరీతంగా సాగుతాయి.

### అస్థిరతే కారణమా?

కొంతమందిలో స్థిరపడిన అలవాట్ల కారణంగా చిన్న వయసు నుంచే ఈ కండరాల పైన నిరంతరం ఒత్తిడి కలుగుతుంది. శ్రమతో కూడిన పనిచేయడం వల్ల సాగిన కండరాలు బాగా అలసిపోతాయి. బలహీనపడతాయి కూడా. దీనివల్ల వెన్ను సరైన ప్రదేశంలో నిలిపి ఉండలేదు. ఇక వెన్ను కొంత అస్థిరపడి నొప్పి మొదలవుతుంది. వెన్ను అస్థిరత వల్ల నాడులపై తీవ్రమైన ఒత్తిడి ఏర్పడి వీపు నుంచి వివిధ శరీర భాగాలకు నొప్పి వ్యాపిస్తుంది. వయసు పెరుగుతున్నాకొద్దీ వెన్నుపూసల మధ్య ఉండే డిస్క్‌లోని కార్టిలేజ్ పలుచబడుతుంది. ఫలితంగా బలహీనంగా.. పెళుసుగా మారి వెన్ను నుంచి బయటకు వచ్చే నాడులకు ఒత్తిడి ఎక్కువై వెన్ను నొప్పి వస్తుంది.

### ఎలా వ్యాపిస్తుంది?

వీపు కింది భాగం నుంచి ప్రారంభమైన నొప్పి తొడమీదుగా శరీరమంతటా వ్యాపిస్తుంది. దీనిని సయాటిక అంటారు. శరీరంలో పొడవైన నాడీ అయిన ఈ సయాటిక ఏ కొద్దిమాత్రం దెబ్బతిన్నా ఆ నొప్పి అన్ని శరీర భాగాల్లోనూ ఉంటుంది. కొందరిలో ఇది తీవ్రమైందిగా మారి రోజువారీ కార్యక్రమాలకు ఆటంకం కలిగిస్తుంది. ప్రధానంగా వెన్నులోని లోయర్ లంబార్.. లంబోసాక్రల్ నాడులు.. వీపు దిగువన వెన్ను నాళం ఇరుకుగా మారుతాయి. వెన్నుపూసల మధ్య పలుచని పరుపులా ఉండే డిస్క్‌లో పగుళ్లు వస్తాయి. వెన్నుపూస తన ముందున్న దానిపైకి దూరి వీపు-పిరుదుల ప్రాంతంలోని కండరాలు ఒక్కసారి విపరీతంగా చలిస్తాయి.

ఎలా నిర్ధారిస్తారు?

వెన్నునొప్పితో బాధపడుతున్న వ్యక్తులు చెప్పిన లక్షణాలు, ఫిజికల్ ఎగ్జామినేషన్ తోపాటుగా మరికొన్ని పరీక్షలు జరిపించటం ద్వారా వెన్ను నొప్పిని నిర్ధారిస్తాం. వ్యాధిగ్రస్థులతో మాట్లాడటం ద్వారా నొప్పి ఎప్పుడు.. ఏవిధంగా ప్రారంభమయ్యింది? దేనివల్ల ప్రేరేపితం అయ్యింది? అని గుర్తింవచ్చు. ఇందుకోసం సాధారణ పెథొలాజికల్ పరీక్షలు చేస్తారు. అంటే రక్తం, మూత్రం పరీక్షలతోపాటు ఎక్స్‌రే, ఎంఆర్ఐ, సీటీ స్కానింగ్ చేస్తారు.

### చికిత్స ఏంటి?

నొప్పి తీవ్రత, వ్యాధిగ్రస్థుల ఆరోగ్య చరిత్ర ఆధారంగా చికిత్స నిర్ణయిస్తారు. చాలామందిలో అయిదారు వారాలు మందులు వాడటం.. వ్యాయామం ఇతర సూచనలను పాటించటం వల్ల వెన్నునొప్పి తగ్గుతుంది. అయితే కొంత మందిలో మాత్రం ఉపశమనం లభించదు. అటువంటి వారికి శస్త్రచికిత్స చేయాల్సిన అవసరం ఏర్పడుతుంది. ఆరు నుంచి పన్నెండు వారాల తరువాత కూడా నొప్పి తీవ్రత చాలా ఎక్కువగా ఉంటే శస్త్రచికిత్స అవసరమవుతుంది. లామినెక్టమీ, మైక్రోడిసెక్టమీ శస్త్ర చికిత్సలు నొప్పినుంచి ఉపశమనం కలిగిస్తాయి.

### ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

- ఒకసారి వెన్ను నొప్పి వచ్చి చికిత్స తీసుకుని కోలుకున్న తరువాత కూర్చోవటం, పడుకోవటం, వంగి వస్తువులు అందుకోవటం, బరువులు ఎత్తటానికి సంబంధించి ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకోవాలి.
- వెన్నునొప్పి రాక ముందటిలా ప్రవర్తించటం వల్ల మళ్లీ నొప్పి రావటానికే కాకుండా వెన్నుకండరాలకు, వెన్నుకు తీవ్రమైన నష్టం కలిగించే ప్రమాదం ఉంటుంది.
- వీపు ప్రాంతానికి విశ్రాంతిని ఇవ్వటం ద్వారా వెన్నునొప్పి నుంచి కొంత ఉపశమనం కలిగించవచ్చని ఇదివరలో పడుకొని ఉండాల్సిందిగా డాక్టర్లు సూచించే వారు.
- కానీ ఇప్పుడు ఒకటి రెండు రోజులకు మించి అలా పడుకుని విశ్రాంతి తీసుకోవటాన్ని ఎవరూ సిఫార్సు చేయడం లేదు కాబట్టి దీని గురించి ఆలోచించాలి.

### లక్షణాలు

- మెడ కింది భాగం నుంచి వెన్నుచివరన ఉండే టెయిల్ బోన్ దాకా వెన్ను వెంట బిగుసుకుపోవడం వల్ల భరించలేని నొప్పి వస్తుంది.
- మెడలో.. వీపు పైభాగంలో.. వీపు కింది భాగంలో చాలా నొప్పిగా ఉంటుంది. ఏదైనా బరువు ఎత్తినపుడు శ్రమతో కూడిన పనులు చేసినపుడు నొప్పి మరింత ఎక్కువవుతుంది.
- ఎక్కువ సేపు కూర్చున్నా.. నిలబడ్డా వీపు మధ్య
- కింది భాగాల్లో నొప్పి కలుగుతుంది.
- నొప్పి వీపు కింది భాగం నుంచి పిరుదులు, తొడలు, పిక్కలు, వేళ్ల వరకూ వ్యాపించి ఉంటుంది.
- నిలబడినపుడు వీపు కింది భాగంలో విపరీతమైన నొప్పి కలిగి కండరాలు గట్టిగా కదులుతాయి.
- రాత్రిళ్లు వచ్చే వెన్ను నొప్పిలో పైకి కనిపించే లక్షణాలు రోజంతా ఉండే వెన్నునొప్పిలాగానే కనిపించినా కారణం మాత్రం భిన్నమైంది. వెన్నులో కురుపు ఏర్పడటానికి ఇది సూచిక కావచ్చు.
- ఈ గడ్డ చిన్నదిగా ఉండి వెన్ను నుంచి ప్రారంభమయ్యే నాడులను ప్రేరేపిస్తుంది.
- వెన్ను పూసలలో దేనికైనా ఇన్ఫెక్షన్ సోకటం వల్ల కూడా రాత్రుళ్లలో తీవ్ర నొప్పి ఏర్పడుతుంది.

### ఈ నొప్పితో వేరే సమస్యలు


-చేతులు, కాళ్లు, గజ్జల్లో తిమ్మిర్లు ఏర్పడుతాయి. పొడిచినట్లు అనిపిస్తుంది.

-నడుము దగ్గరనుంచి ముందుకు వంగినప్పుడు, దగ్గినపుడు నొప్పి ఎక్కువ అవుతుంటుంది. దీనిని హెర్నియేటెడ్ డిస్క్ అంటారు.

-జ్వరం, మూత్ర విసర్జన సమయంలో మంట ఉండి తరచూ మూత్రానికి వెళ్ల వలసి వస్తుంది. ఇన్ఫెక్షన్ వల్ల ఇలా జరుగుతుంది.

-వెన్ను నొప్పి కాలు వెనుకభాగం మీదుగా కిందికి వ్యాపిస్తుంది. దీనిని సయాటికాగా గుర్తించాలి.





# సైనసైటిస్‌కు స్వస్తి

**వాన చినుకులకు కొందరు మురిసిపోతారు. కానీ మరికొందరు భయపడతారు. వర్షంలో తడిస్తే ఆరోగ్య సమస్యలు ఎక్కడ వస్తాయోనని వారి బాధ. చలికి.. చల్లగాలికి.. వర్షానికి అలా వేధించే సమస్యే సైనసైటిస్. చూడడానికి చిన్న సమస్యగానే కనిపించినా ఇది ప్రమాదకరమైంది. దీనినెలా గుర్తించాలి? చికిత్స ఏంటి? తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటి? తెలుసుకొని సైనస్‌కు స్వస్తి పలుకుదాం.ఆధునిక జీవనశైలి సైనసైటిస్ సమస్యను తీవ్రతరం చేస్తున్నది. ప్రతి పదిమందిలో ఐదుగురు సైనసైటిస్ సమస్యతో బాధపడుతున్నారు. వ్యాధి నిరోధక శక్తి లోపించడం కూడా దీనికి కారణం అవుతున్నది. వాతావరణంలో మార్పులు వస్తే కొందరు ఎక్కడ తమకు సైనసైటిస్ సమస్య వస్తుందేమోనని భయపడుతున్నారని చెప్తున్నారు సౌత్ కొరియాలోని యూనివర్సిటీ ఆఫ్ ఉల్సాన్ నిపుణులు. జీవనశైలి మార్చుకుంటే ఈ సమస్యను ప్రారంభంలోనే అధిగమించవచ్చు అని చెప్తున్నారు.**



సైనసైటిస్ అంటే?: కపాలంలో గాలితో నిండిన కుహరాన్ని సైనస్ అంటారు. మ్యూకస్ మెంబ్రేన్ అనే మెత్తటి పొరతో సైనస్ కప్పబడి పలుచటి ద్రవపదార్థాన్ని తయారుచేస్తుంది. ఇది మనం ఊపిరి పీల్చినప్పుడు శరీరంలోకి ప్రవేశించిన గాలికి సరైన ఉష్ణోగ్రత, తేమ కల్పిస్తుంది. కపాలంలోని ఎముకల్లో గాలి ఉండడం వల్ల వాటి బరువు తగ్గించడంలో క్రియాశీలకంగా పనిచేస్తుంది. అంతేకాదు.. మనం మాట్లాడినప్పుడు శబ్దం రావడానికి కూడా ఇది ఉపయోగపడుతుంది. కొన్నిసార్లు ఎలాంటి పొర అడ్డులేకుండా సైనస్ నేరుగా ముక్కు రంధ్రంలోకి తెరుచుకుంటుంది. ఆ సమయంలో స్రవించిన స్రావాలు వాటి మార్గంలో అడ్డుపడటం వల్ల శ్వాస సమస్యలు ఏర్పడుతాయి. దీనినే సైనసైటిస్ అంటారు.

లక్షణాలు : తలనొప్పి, ముక్కు దిబ్బడ, నీరు కారడం, దగ్గు, జలుబు సైనసైటిస్ లక్షణాలు. వాతావరణం మారినప్పుడల్లా వైరస్, బాక్టీరియా, ఇన్ఫెక్షన్ల వల్ల సైనసైటిస్ వస్తుంటుంది.

ఎన్ని రకాలు? : సింపుల్‌గా చెప్పాలంటే కళ్లు, ముక్కు, పక్కభాగం ఎముకల్లో ఉండే సన్నని గాలితో నిండిన సైనస్ భాగం ఇన్ఫెక్షన్లతో వాచిపోవడాన్ని సైనసైటిస్ అంటారు. దీనిలో ఫ్రాంటల్, పారానాసల్, ఎత్మియిటల్, యాగ్జిలరీ, స్పినాయిడల్ వంటి రకాలు ఉన్నాయి. కానీ ముఖ్యంగా వీటిని మూడు రకాలుగా చెప్తారు. ఒక్కో దశలో ఒక్కో రకమైన తీవ్రతతో ఉంటుంది.

1. అక్యూట్ సైనసైటిస్
2. సబ్ అక్యూట్ సైనసైటిస్
3. క్రానిక్ సైనసైటిస్

అక్యూట్ సైనసైటిస్ వారం రోజులుంటుంది. సబ్ అక్యూట్ 4-8 వారాలుంటుంది. క్రానిక్‌ను దీర్ఘకాలిక సైనసైటిస్ అంటారు. ఇది 8-10 వారాలు బాధిస్తుంది. ఇండియాలో కన్నా అమెరికాలో సైనసైటిస్ సమస్యలు ఎక్కువ అని సర్వేలు చెప్తున్నాయి. 2.4 లక్షల మంది అమెరికన్లు సైనసైటిస్‌తో బాధపడుతున్నారట. వ్యాధిని తేలికగా తీసుకోవడమే వ్యాధి తీవ్రతకు కారణంగా చెప్పుకోవచ్చు. ఆపరేషన్ చేసినా కూడా సరైన జీవనశైలి లేకపోతే ఈ సమస్య మళ్లీ వచ్చే ప్రమాదం ఉంది.

ఎలాంటి సమస్యలు?: సైనసైటిస్ వల్ల సైనస్ భాగంలో తీవ్రమైన ఒత్తిడి, నొప్పి కలుగుతాయి. చీముతో కూడిన స్రావాలు ముక్కు నుంచి బయటకు వస్తాయి. ముక్కు దిబ్బడగా ఉంటుంది. ముక్కులో ఇన్ఫెక్షన్లు మొదలవుతాయి. కొన్నిసార్లు సూక్ష్మజీవులు ఎక్కువగా ఉన్న నీళ్లలో ఈత కొట్టడం వల్ల అవి సైనస్‌లోకి ప్రవేశించి వ్యాధిని కలిగిస్తాయి. స్విమ్మింగ్ పూల్స్‌లో క్లోరిన్ ఎక్కువగా ఉంటే కూడా ఆ గాలి ముక్కు రంధ్రాల ద్వారా సైనస్‌లోకి చేరి మ్యూకస్ మెంబ్రేన్ వాచిపోతుంది. దంతాలలో వచ్చే ఇన్‌ఫెక్షన్ వల్ల కూడా సైనస్ సమస్యలు వస్తాయి. దీర్ఘకాలికంగా సైనసైటిస్ వ్యాధితో బాధపడే వారు కనురెప్పల వాపు, కనుగుడ్లు పక్కకు జరిగి ఉండటం, కన్ను నరం దెబ్బతిన్నపుడు చూపు కోల్పోవడం, వాసన తెలియక పోవడం, తరచూ జ్వరం రావడం, ఎదుగుదల లోపాలు వంటి సమస్యలు వస్తాయి.

ఇతర సమస్యలూ కారణమే: వేరే ఇతర ఆరోగ్య సమస్యలు ఉంటే వాటి వల్ల కూడా సైనసైటిస్ సోకుతుంది. పుష్టికరమైన ఆహారం తీసుకోకపోవడం, చికెన్ పాక్స్, కోరింత దగ్గు, డయాబెటీస్ సమస్యలు ఉన్నట్లయితే సైనసైటిస్ వస్తుంది. చాలా కేసుల్లో సైనసైటిస్ వైరల్ ఇన్‌ఫెక్షన్‌గా మారుతుంది. తర్వాత బాక్టీరియా చేరి సైనస్ సమస్యగా మారుతుంది. ఈ హానికర సూక్ష్మజీవుల్లో స్ట్రెప్టోకోకస్ న్యుమోనియా, హీమోఫిలస్ ఇన్‌ఫ్లూయెంజా, స్టెఫైలోకోకస్ ఆర్‌ఈయస్ వంటి వాటివల్ల కూడా సైనసైటిస్ సమస్య వస్తుంది. మ్యూకోసల్ మెంబ్రేన్, సైనస్ ఎముకల మీద కూడా ప్రభావం వల్ల.. దంతాలకు ఉన్న అంటు సైనస్‌లకు వ్యాపించడం వల్ల సైనసైటిస్ సమస్య వస్తుంది.

వ్యాధి నిర్ధారణ: ముఖం భారంగా ఉండటం, తలనొప్పి, గొంతులోకి ద్రవం కారటం, చెవిలో చీము పట్టడం, కోపం, మానసిక స్థైర్యం కోల్పోవటం, అలసట, విసుగు, పనిపై శ్రద్ధ లేకపోవటం వంటి లక్షణాలు వరుస క్రమంలో ఉంటే సైనసైటిస్‌గా గుర్తించాలి. దీనిని సీటీ స్కానింగ్, ఎక్స్‌రే ద్వారా నిర్ధారిస్తారు.

కారణమేంటి?

సైనస్‌లో సరైన వెంటిలేషన్ లేకపోవడం ముఖ్య కారణం. సాధారణంగా సైనస్‌లో మ్యూకస్ ద్రవాలు సీలియరీ మూమెంట్ వల్ల ఆస్టియాను చేరి అక్కడ నుంచి ముక్కు రంధ్రాల్లోకి చేరుతాయి. ఇది జరుగకుండా సైనస్‌లో తయారయ్యే పదార్థాలు నిల్వ ఉండి విధులకు ఆటంకం కలిగిస్తాయి. ముఖ్యంగా నాసికా కవచం, స్ఫుటం నిర్మాణంలో తేడాలు ఏర్పడతాయి. కొందరికి ముక్కులోని ద్రవాల చిక్కదనం వల్ల కూడా ఈ సమస్య వస్తుంది. ఒకసారి సైనసైటిస్ వచ్చి మ్యూకోసా దెబ్బతింటే పదే పదే వచ్చే అవకాశాలు ఉన్నాయి. వాతావరణం తేమగా, చల్లగా ఉన్నప్పుడు వాటి ప్రభావం వల్ల సైనసైటిస్ వస్తుంది.

చికిత్స:

అమాక్సిసిల్లిన్ లేదా ఆంపిసిల్లీన్ మందులు ఇవ్వవచ్చు. ఓరల్ డ్రిక్సోరాల్, డిమెటాప్ మందులతో కూడా తగ్గుతుంది. స్టీమ్‌ను పీల్చుకొనుట ద్వారా హీట్‌ను కలిగించుట ద్వారా ముక్కు నుంచి స్రావాలు బయటకు రప్పించి ఉపశమనం కలిగించవచ్చు. నాసల్ స్ప్రేలు కొంతవరకు ఉపశమనాన్ని కలిగిస్తాయి. మందులకు తగ్గకపోతే మాత్రం శస్త్రచికిత్స ద్వారా సైనస్‌కు కారణమైన దుర్మాంసాన్ని తొలగించవచ్చు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

-ఎలర్జీ కలిగించే వస్తువులను దూరంగా ఉంచాలి.


-తగిన పోషకాహారం తీసుకోవాలి. వ్యాయామం చేయాలి. తగినంత విశ్రాంతి తీసుకోవాలి. వ్యాధి నిరోధక శక్తి పెంపొందించుకోవాలి.

-శ్వాసకోశ అంటువ్యాధులతో బాధపడుతూ ఉన్న వ్యక్తులకు దూరంగా ఉండాలి.

-శ్వాసకోశ వెలుపలి భాగాల్లో అంటు 7- 10 రోజుల కంటే ఎక్కువ ఉండకుండా చూసుకోవాలి.

-ముక్కు నుండి వచ్చే స్రావాల రంగు మారినా లేదా చెడు వాసన వస్తున్నా డాక్టర్‌ను సంప్రదించాలి.

-టాన్సిలైటిస్‌తో బాదపడుతున్నవారు వెంటనే ఈఎన్‌టీ నిపుణులను సంప్రదించాలి.



# ఒంటి చేత్తో దేశాలను పాలిస్తున్న మహిళా నాయకులు వీళ్లే..!

తొమ్మిది నెలలలో ఓ బిడ్డకు ప్రాణంపోయగల శక్తి స్త్రీకి ఉంది. కానీ, చట్టసభలలో ఆమె ప్రాతినిధ్యానికి ఉద్దేశించిన బిల్లు మాత్రం మూడు దశాబ్దాలు గడిచినా చట్టరూపం దాల్చలేదు. మొత్తానికి గ్రహణం వీడింది. లోక్‌సభ ఆమోదం పొందింది. అయినా, మహిళ పాలన మనకు కొత్తేం కాదు. తరాలుగా తన నాయకత్వ ప్రతిభను నిరూపించుకుంటూనే ఉన్నదామె. స్వాతంత్ర్యం తర్వాత ఏర్పడిన మొట్టమొదటి క్యాబినెట్‌లో మంత్రిగా కొలువైన అమృత కౌర్ నుంచి ఇప్పటి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వరకు చాలామంది మగువలు దేశానికి ప్రాతినిధ్యంవహించారు. ఇక విశ్వ మహిళలు ఇందిరాగాంధీ, మార్గరెట్ థాచర్, అంగ్‌సాన్ సూకీ, బెనజీర్ భుట్టో తమదైన ముద్రతో అంతర్జాతీయ సమాజాన్ని ప్రభావితం చేశారు. ఈ సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న మహిళా దేశాధ్యక్షులను కూడా తలుచుకుని తీరాలి.

%పాకిస్తాన్ నుంచి విడివడిన దేశం. ఛాందసం ఒకవైపు, మిలటరీ ప్రాబల్యం మరోవైపు.. అధికార పీఠం పీకనొక్కే ప్రయత్నం చేస్తున్న సందర్భం. ఈ సవాళ్లను తట్టుకుంటూనే 15 ఏళ్లుగా బంగ్లాదేశ్‌ను పాలిస్తున్న షేక్ హసీనాను తల్చుకుంటే చాలు, మహిళల నాయకత్వ సామర్థ్యం పట్ల మన అనుమానాలన్నీ పటాపంచలైపోతాయి. మిలటరీ తిరుగుబాటులో బంగ్లాదేశ్ జాతిపితగా భావించే తండ్రి ముజిబుర్ రెహమాన్‌ను, తల్లిని, కొడుకును, ముగ్గురు సోదరులను కోల్పోయింది. అయినా నిబ్బరంగా రాజకీయాల్లోకి దిగి, తండ్రి వారసత్వాన్ని చాటుకున్నది. తిరుగుబాట్లను తట్టుకుని తిరుగులేని నాయకురాలిగా నిలిచింది. ఆమెకు దీటుగా నిలిచింది కూడా మరో మహిళే.. ఖలీదా జియా! సమర్థ ప్రధానిగా దేశాన్ని గాడిన పెడుతున్నారు హసీనా.

**తాయ్ ఇంగ్ వెన్**

తైవాన్.. ఒక అతిచిన్న దేశం. ప్రచ్ఛన్న యుద్ధంలో, ప్రపంచశక్తుల అహంకారంతో నలిగిపోయిన ప్రాంతం. అయినా ఆ సంక్షోభాల మధ్య నిలదొక్కుకోవడమే కాకుండా ధనిక దేశంగా మారింది. ఈ మార్పును విశ్లేషకులు 'తైవాన్ మిరకిల్' గా పేర్కొంటారు. పక్కనే ఉన్న చైనా ఎప్పుడెప్పుడు తైవాన్‌ను ఆక్రమిద్దామా అని ఎదురుచూస్తూ ఉంటుంది. ఓ పసికూన ప్రపంచశక్తిని ఎదుర్కొని నిలబడి, ముందుకు సాగడం వెనుక ఆ దేశాధ్యక్షురాలు తాయ్ ఇంగ్ వెన్ ఉన్నారు. ఆమె తండ్రి ఓ ఆటో షాప్ యజమాని. తొమ్మిది మంది పిల్లల మధ్య సాధారణ జీవితం గడిపింది. అంచెలంచెలుగా ఎదుగుతూ, ఈ స్థాయికి చేరుకున్నది. దేశ అభివృద్ధిని వేగవంతం చేస్తూ, చైనా కవ్వింపులను నేర్పుగా ఎదుర్కొంటూ, అంతర్జాతీయ సమాజంతో సత్సంబంధాలు కొనసాగిస్తూ%ా% ప్రపంచంలోని ప్రతిభావంతులైన నాయకుల జాబితాలో చోటు సంపాదించుకున్నది. వారసత్వంతోనే మహిళలు రాజకీయాల్లో విజయం సాధిస్తారనే అపోహను పటాపంచలు చేసింది.

**ఎలిజబెత్ బోన్**

ప్రపంచ యుద్ధం తర్వాత ఫ్రాన్స్ కనీవినీ ఎరుగని సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. కొవిడ్ దెబ్బకైతే, నిలదొక్కుకోలేకపోయింది. ఈ విలాసదేశాన్ని ఇప్పుడు పేదరికం, నిరుద్యోగం అవహించాయి. ఈ నేపథ్యంలో దేశ ప్రధాని పదవిని చేపట్టిన ఎలిజబెత్ మీదే అందరి ఆశలూ! ఎలిజబెత్‌కు పదకొండేండ్లు ఉన్నప్పుడు.. ఆమె తండ్రి ఆత్మహత్య చేసుకున్నారు. దీంతో ప్రభుత్వ సంరక్షణలో పెరిగింది ఎలిజబెత్. బాగా చదువుకుని ప్రభుత్వ అధికారిగా పాలనకు దగ్గరైంది.

ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన ఐదేళ్లలోనే ప్రధాని పదవి చేపట్టింది. పరిపాలన దక్షతతో.. దేశపరిస్థితులను చక్కదిద్దుతూనే, మైనారిటీ ప్రభుత్వాన్ని నెట్టుకొస్తున్నది. మహిళా నాయకులు ఆర్థిక, రాజకీయ సంక్షోభాల్ని నిలువరించలేరనేవాదనను కొట్టిపారేస్తున్నది ఎలిజబెత్.

**జార్జియా మెలోని**

2022లో ఫోర్బ్స్ పత్రిక 'ప్రపంచంలోనే అత్యంత శక్తివంతులైన మహిళలు' పేరుతో ఓ జాబితాను విడుదల చేసింది. అందులో తొలి పది స్థానాల్లో చోటు దక్కించుకున్న ఏకైక ప్రధాని జార్జియా మెలోని. ఇటలీ నేత. మహిళలు రాజకీయాల్లోకి అనుకోకుండా వస్తారే కానీ, ఆ రంగాన్ని ఉద్దేశపూర్వకంగా ఎంచుకోరు అనే అభిప్రాయాన్ని కొట్టిపారేసే కెరీర్ తనది. కౌమారం నుంచే ప్రత్యక్ష రాజకీయాల్లో పాల్గొంటున్నది. 2022లో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. 'ఎవరిని నేతగా ఎంచుకోవాలి?' అనే విషయం మీద రోజుల తరబడి తర్జనభర్జన కొనసాగింది. దాన్ని దాటుకుని ప్రధాని పీఠాన్ని అందుకున్నది జార్జియా. కొవిడ్, అక్రమ వలసలు, డ్రగ్స్ లాంటి సమస్యల పట్ల కఠినమైన వైఖరి ప్రదర్శించింది. భారత్ సహా ఎన్నో దేశాలతో మంచి సంబంధాలు కొనసాగించింది. ఇటలీ తొలి మహిళా ప్రధాని కూడా జార్జియానే!

**ఆనా బ్రనబిక్**

ఓ చిన్న దేశం. ప్రపంచ రాజకీయాలను ఎదుర్కొని ముందుకు సాగడమే కష్టం. అందులోనూ చుట్టూ ఎన్నో వివాదాలు. ఇదీ సెర్బియా పరిస్థితి. వేల ఏళ్ల చరిత్ర ఉన్న ఈ దేశం తన సరిహద్దుల్లోని కొసావా, బోస్నియా సమస్యలతో నలిగిపోతున్నది. వాటికి తోడు అటు అమెరికా, ఇటు రష్యా.. ఈ రెండూ కూడా సెర్బియా తమకే మద్దతు ఇవ్వాలని ఆశిస్తుంటాయి. ఇక కొవిడ్ ఓ కొత్త తలపోటు. ఈ నేపథ్యంలో తొలి మహిళా ప్రధానిగా గెలిచారు ఆనా.



అంతేకాదు! స్వలింగ సంపర్కురాలిగా ప్రకటించుకొన్న అతికొద్ది మంది నాయకులలో తనూ ఒకరు. 2017లో పదవిని చేపట్టిన ఆనా ఎన్నో సంక్షోభాల నుంచి దేశాన్ని గట్టెక్కించారు. పార్టీ చేతిలో కీలుబొమ్మ అని ఎగతాళి చేసినా.. వ్యక్తిగతంగా, పాలనాపరంగా లక్ష్యం దిశగా అడుగులు వేస్తున్నారు.

**సాహ్లె వర్క్ జూడ్**

ఆఫ్రికా.. ఆదిమ మానవుడి పుట్టిల్లు అని చెబుతారు. కానీ ఆధునిక ప్రపంచంలో నిలదొక్కుకోలేకపోయింది. అణచివేత, బానిసత్వంతో చీకటి ఖండంగా మారింది. పేదరికం, నిరక్షరాస్యత లాంటి సమస్యలు ఎలాగూ ఉన్నాయి. వాటికి తోడు అనేక అంతర్గత అలజడులు ఆఫ్రికా దేశాలను అతలాకుతలం చేస్తున్నాయి. అలాంటి ఓ గడ్డ.. ఇథియోపియా. ఆ దేశ అధ్యక్షురాలు వర్క్ జూడ్. 35 ఏళ్ల క్రితం రాయబారిగా మొదలైన ఆమె రాజకీయ ప్రయాణం, 2018లో ఆ దేశ తొలి మహిళా అధ్యక్షురాలి స్థాయికి చేరుకుంది. నిర్ణయాల విషయంలో ఎంత కఠినంగా ఉంటుందో, మానవతలో అంత ఉదారంగా వ్యవహరిస్తుందని సాహ్లెకు పేరు. వేల మంది ఖైదీలకు క్షమాభిక్ష పెట్టడమే ఇందుకు ఉదాహరణ. 'మహిళల గురించి నేను మరీ ఎక్కువగా మాట్లాడుతున్నా అనుకుంటున్నారేమో ఇది ఆరంభం మాత్రమే' అంటూ తన ఆశయాన్ని స్పష్టం చేస్తారు వర్క్ జూడ్.

**ఆరంభమే..**

.. వీళ్లు మాత్రమే కాదు. ఐస్‌లాండ్, డెన్మార్క్, జార్జియా, స్లొవేకియా, గ్రీస్, టాంజానియా, హంగెరీ లాంటి దేశాలకూ మహిళలే సారథ్యం వహిస్తున్నారు. పాలనలో ఎవరికీ తీసిపోమని నిరూపిస్తున్నారు. పౌరులను కన్నబిడ్డల్లా తీర్చిదిద్దగలమని, దేశాన్ని ఇంటిలా చక్కదిద్దగలమని చేతల్లో చాటుతున్నారు ఈ నారీ నేతలు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఈ నమ్మకానికి కొనసాగింపు.

# మూగ బంధం







రోడ్డుమీద ఏ ప్రమాదమో జరిగి, తోటి మనుషులకు రక్తమోడుతున్నా తమదారిన తాము వెళ్లే రోజులివి. ఇక, జంతువులకు దిక్కెవరు? మహ్మద్ సుమ మాత్రం.. ఎక్కడ ఏ మూగ జీవికి ఇబ్బంది కలిగినా వెంటనే బయల్దేరి వచ్చేస్తారు. ఎక్కడ ఏ వన్యప్రాణిని అంగడి సరుకులా విక్రయిస్తున్నారని సమాచారం అందినా.. క్షణాల్లో వాలిపోతారు. నోరులేని జీవాలకు బాసటగా నిలుస్తారు. అధికారుల సహకారంతో అక్రమారుల ఆట కట్టిస్తారు.

మహబూబాబాద్‌లోని జగన్ కాలనీ సుమ చిరునామా. కన్నవారు మహ్మద్ సుభాని, సలీమ. ఇద్దరూ సమాజ సేవకులే. 'సృష్టిలోని ప్రతి ప్రాణికి మనిషితో సమానంగా జీవించే హక్కు ఉందని, వాటి స్వేచ్ఛను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒకరిదని నా తల్లిదండ్రులు తరచూ చెప్పేవారు. ఆ మాటలే నన్ను ఇటువైపు నడిపించాయి' అంటారామె. దిక్కులేని పిల్లికూనలు, గాలిపటం మాంజా తగిలి రెకలు విరిగిన రామ చిలుకలు, కుకల బారినపడిన గుడ్ల గూబలు, విద్యుదాఘాతానికి గురైన పావురాలు, రోడ్డు ప్రమాదంలో నడుము విరిగిన ఆవులు.. ఇలా ప్రమాదంలో ఉన్న ప్రతి జీవీ ఆమెకు ఆత్మబంధువే. పశు వైద్యుల సాయంతో చికిత్స అందించడంతో పాటు అవి పూర్తిగా కోలుకునే వరకూ ఆశ్రయం ఇస్తారు.

వన్యప్రాణుల విక్రయాలను నిలువరించి అక్రమారులను అటవీశాఖ అధికారులకు అప్పజెప్పిన సందర్భాలూ అనేకం. విదేశీ వలస పక్షులను, జల్మా జాతి పక్షులను, నక్షత్ర తాబేళ్లను కాపాడి వరంగల్ నగరంలోని వన విజ్ఞాన కేంద్రానికి తరలించిన ఘటనలూ ఉన్నాయి. తెలంగాణ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన సంచార పశు వైద్యశాల(1962) గురించీ విస్తృతంగా ప్రచారం చేస్తారు సుమ. ఆ చొరవలో భాగంగా మండల పరిధిలోని 21 గ్రామాలలో పాదయాత్ర చేపట్టారు. సుమ సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం అంతర్జాతీయ మహిళా దినోత్సవంనాడు ఘనంగా సన్మానించింది.

# హిందీ చందనం!

పిల్లల కోసం పెద్దలు కథలు రాయడం ఎంత కష్టమో. పిల్లల కోసం పెద్దలు ఆ కథలు చదవడం కూడా అంతే కష్టం. అయితే, ఇష్టం ఉంటే ఏదీ కష్టం కాదని అంటున్నారు గజ్వేల్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల హిందీ ఉపాధ్యాయిని డాక్టర్ సిరిసిల్ల చందన. పిల్లల పాఠాల కోసం కథలు చదువుతూ.. చివరికి ఆ కథలపైనే పరిశోధన చేసి డాక్టరేట్ సాధించారామె. హిందీ బాలసాహిత్యంపై తెలంగాణలో జరిగిన తొలి పరిశోధన ఇది. సాధనమున పనులు సమకూరు ధరలోన అన్న మాటను నిజం చేసిన చందన కథ ఇది..చిన్నప్పటి నుంచీ సాహిత్యం అంటే ఇష్టం. హిందీ కథల పుస్తకాలు, కామిక్స్ బాగా చదివేదాన్ని. నాన్న ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లో వారెంట్ ఆఫీసర్‌గా పని చేసేవారు. తరచూ ట్రాన్స్‌ఫర్స్ ఉండేవి. బదిలీ ఉత్తర్వులు వచ్చిన ప్రతిసారీ ఊళ్లు మారేవాళ్లం. ఎంత దూరంలో ఉన్నా సరే.. తరచూ మా సొంతూరు సిరిసిల్లకు వచ్చేవాళ్లం. దీంతో రైలు ప్రయాణాలు ఎక్కువగా ఉండేవి. అదీ రెండుమూడు రోజుల సుదీర్ఘ యాత్రలే. రైల్వే స్టేషన్‌కు వెళ్లగానే నాన్న మమ్మల్ని బుక్ స్టాల్‌కు తీసుకుపోయేవారు. నాకు, అన్నయ్యకు, తమ్ముడికి ఇష్టమైన కామిక్ బుక్స్ కొనిచ్చేవారు. అలా మా రైలు ప్రయాణం.. చందమామ, విక్రమ్ బేతాళ్, సూపర్ మ్యాన్ సిరీస్, సరిత, ఫెమినా తదితర పత్రికలతో హుషారుగా సాగిపోయేది.

**హిందీ ప్రేమ..**

బెంగళూరులోని కేంద్రీయ విద్యాలయలో చదువుతున్నప్పుడు హిందీ టీచర్ ప్రేమా సింగ్‌తో మంచి అనుబంధం ఉండేది. ఆమె పాఠం చెప్పే విధానం బాగా నచ్చేది. పద్యాలను, శ్లోకాలను చక్కగా విశ్లేషించేవారు. ఆ స్ఫూర్తితో ప్రాచీన కావ్యాలు, ప్రేమ్‌చంద్ నవలలు, కథలు చదివాను. హిందీ భాష, సాహిత్యం మీద అభిమానం పెంచుకున్నాను. ఆ ప్రేమ



కాలేజి రోజుల్లో ఇంకా పెరిగింది. బీఏలో హిందీ లిటరేచర్ తీసుకున్నాను. చాలా మంది హిందీలో పాస్ మార్కులు వస్తే చాలనే ధోరణితో ఉంటారు. దీంతో హిందీ టీచర్‌కు ప్రాధాన్యం తగ్గింది. హైస్కూల్‌లో అయిదేళ్లు చదివినా హిందీలో మాట్లాడలేరు. దీనికి మన విద్యా విధానంలోని లోపాలే కారణం. టీచర్లు ఎంతసేపూ భాషను సాహిత్యంతో జోడించి చెబుతున్నారు. ఇంతకు మించి వాళ్లకు అదనపు మెటీరియల్ దొరకట్లేదు. అందువల్లే పిల్లలకు హిందీ నేర్పలేకపోతున్నారు. విద్యార్థులూ నేర్చుకోలేకపోతున్నారు. అందుకు భిన్నంగా మా తరగతి గదిలో కొన్ని ప్రయోగాలు చేశాను. రోజూ పాఠం అయిపోయాక విద్యార్థులతో హిందీలో మాట్లాడిస్తాను. వచ్చినా రాకున్నా కచ్చితంగా మాట్లాడాలి. అలా అయితేనే భాష వస్తుందని వాళ్లను ప్రోత్సహిస్తాను. 'సాటర్‌డే.. ఫన్‌డే' పేరుతో పిల్లలతో చిన్న చిన్న నాటికలు వాటిలోని సంభాషణలు వాళ్ల భాషా సామర్థ్యాన్ని పెంచుతాయి. విద్యార్థులతో నీతికథలు చెప్పిస్తాను. మధ్యలో ఏవైనా తెలుగు పదాలు వాడితే హిందీ పదాలు గుర్తు చేస్తాను. పుట్టిన రోజున చాక్లెట్లు కాకుండా పిల్లల కథల పుస్తకాలు తెమ్మని చెప్తాను. తరగతి గదిలో ఒక దండెం కట్టి, ఆ పుస్తకాలను వేలాడదీస్తాను. పిల్లలు తమకు ఇష్టమైన పుస్తకాన్ని తీసుకుని చదువుకోవచ్చు. నేను పిల్లలకే కాదు టీచర్లకూ పాఠాలు చెప్పాను. ఎన్‌సీఈఆర్‌టీ నేషనల్ రిసోర్స్ పర్సన్‌గా హిందీ టీచర్లకు వీడియో, ఆడియో ఎడిటింగ్, పవర్‌పాయింట్ ట్కస్లైడ్ ప్రజెంటేషన్, డిజిటల్ కంటెంట్ రూపకల్పన గురించి నేర్పించాను. ఎస్‌సీఈఆర్‌టీకి కూడా హిందీ రిసోర్స్ పర్సన్‌గా ఉన్నాను. టీ శాట్ కోసం 25 హిందీ పాఠాలు (డిజిటల్) రూపొందించాను.

**పిల్లల్లా చదివా..**

మధ్యలో ఆగిపోయిన చదువును కొనసాగిస్తూ.. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఎంఏ (హిందీ), ఎంఫిల్ పూర్తిచేసి 2018లో పీహెచ్‌డీలో చేరాను. ఆ సమయంలో నేను ఓ విద్యార్థిగా మారిపోయాను. కె. శ్యాంసుందర్ గారు నాకు గైడ్. హిందీ బాలసాహిత్యానికి సంబంధించిన తెలంగాణలో ఏ పరిశోధనా జరగలేదు. నాదే మొదటి ప్రయత్నం. నేషనల్ బుక్ ట్రస్ట్ (ఎన్‌బీటీ) ప్రచురించిన హిందీ బాలసాహిత్యం గురించి నేను పరిశోధన చేశాను. ఇందులో ఎన్‌బీటీ హిందీ బాలసాహిత్య వర్గీకరణ, వివిధ దశలను విశ్లేషించడంతోపాటు పిల్లల ఆలోచనల్లో, సృజనాత్మకతలో వచ్చిన మార్పుల్ని కూడా చర్చించాను.

# అక్షర అర్చన!





శిథిల స్థితిలో నిర్మాణాలు.తాగునీరు లేని తరగతి గదులు. విరిగిన బెంచీలు. ముక్కలైపోయిన కుర్చీలు. పిడికెడు మంది విద్యార్థులు. ఇదంతా ఆమె బాధ్యత తీసుకోవడానికి ముందు మాట. అర్చన నోగూరి ప్రధానోపాధ్యాయురాలి హోదాలో కాలుపెట్టగానే పరిస్థితుల్లో మార్పు వచ్చింది. కొద్దికాలంలోనే అత్యుత్తమ పాఠశాల స్థాయికి చేరింది ఆ సర్కారు బడి. ఆ చొరవకు గుర్తింపుగానే ఆమె జాతీయ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికయ్యారు.'పాఠశాల సమాజానికి దూరంగా ఉండొద్దు. సమాజంలో ఓ భాగం కావాలి. అంతెందుకు? ప్రభుత్వ పాఠశాలల కోసం సర్కారు చాలా చేస్తున్నది. ఉచితంగా పుస్తకాలు ఇస్తున్నది. మధ్యాహ్న భోజనంలో పోషకాహారం అందిస్తున్నది. యూనిఫామ్ సమకూరుస్తున్నది. టీచర్లు కూడా ఎంతోకొంత చేయగలిగితేనే పిల్లలు అన్ని రకాలుగా ఎదుగుతారు'.. ఇప్పుడే కాదు. విద్యార్థి దశ నుంచీ బోధన రంగం మీద నా నిశ్చితాభిప్రాయం ఇది. ఇరవై మూడేండ్ల క్రితం.. నా కల నిజమైంది. ఏరికోరి ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకున్నాను. చాలా పాఠశాలల్లో పనిచేశాను. పదేండ్ల క్రితం మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం రెబ్బెన పల్లి ప్రాథమిక పాఠశాలకు ప్రధానోపాధ్యాయురాలిగా వచ్చాను.

రెండు వేల జనాభా ఉన్న పెద్ద గ్రామం అది. కానీ, పాఠశాలలో 30 మంది విద్యార్థులే ఉన్నారు. దాదాపు మూతపడే స్థితిలో ఉంది. ఒక బడి తలుపులు మూసుకుంటే.. వందల జీవితాలు చీకటి పాలవుతాయి. ఏ విద్యాలయానికీ ఆ దుస్థితి రాకూడదు. ఎలాగైనా మా పాఠశాలను బతికించుకోవాలని నిర్ణయించుకున్నా. ఇక్కడ ఇంగ్లిష్ మీడియం లేకపోవడంతో చాలామంది తమ పిల్లల్ని ప్రైవేటు పాఠశాలకు పంపేవారు. ఇంటింటికీ తిరిగి కన్నవారితో మాట్లాడాను. టీచర్లు లేరు, తాగునీటి వసతి లేదు, కనీసం ఇంగ్లిష్ మీడియం ఉన్నా పంపేవాళ్లం.. ఇలా రకరకాల కారణాలు చెప్పారు. గ్రామసభ నిర్వహించి అందరి సహకారం కోరాను. సానుకూల స్పందన వచ్చింది. ఆ భరోసాతో బడి సమీపంలోని ఎస్సీ కాలనీలో ప్రతి కుటుంబాన్నీ కలిశాను. ఆర్థిక భారంతో పిల్లలను చదివించలేకపోతున్న తల్లిదండ్రులతో మాట్లాడి 25 మంది పిల్లల్ని చేర్చుకున్నాను.

**పట్టుదలతో మెప్పించి..**

రోజూ అందరికంటే ముందు నేనే బడికి వెళ్లేదాన్ని. లెక్కలు రాని పిల్లలకు లెక్కలు నేర్పేదాన్ని. తెలుగులో వెనుకబడినవారికి చదవడం, రాయడం అలవాటు చేయించాను. ఆ ఏడాది విద్యార్థుల్లో వచ్చిన మార్పును అంతా గమనించారు. దీంతో రెండో ఏడాది 90 మంది పిల్లలు వచ్చారు. ఆ తర్వాత, రాష్ట్ర ప్రభుత్వ చొరవతో మా పాఠశాల పూర్తిస్థాయి ఇంగ్లిష్ మీడియం స్కూల్‌గా మారింది. దీంతో పక్కనున్న ఎల్లారం గ్రామస్తులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి పాతిక మందిని చేర్పించారు. వాళ్లను చూసి ముత్యంపేట, చింతపల్లి, దండేపల్లి, వెంకటాపూర్ నుంచీ పిల్లలు వచ్చారు. అయితే, విద్యార్థుల సంఖ్య పెరిగాక కూడా తాగునీటి వసతి ఉండేది కాదు. తరగతి గదులూ అంతంతమాత్రమే. సర్పంచ్ చొరవ తీసుకుని.. పాడైపోయిన రెండు గదులను బాగు చేయించారు.

అప్పటి ఎమ్మెల్సీ రూ.1.10 లక్షలతో బోరు వేయించారు. మోటారు పెట్టించారు. ఆ తర్వాత రెబ్బనపల్లికి చెందిన రాజేంద్రప్రసాద్ అనే ప్రవాస పూర్వ విద్యార్థి బెంచీలు, వాటర్ ప్యూరిఫయర్ సమకూర్చారు. ఇవన్నీ చూసి.. హైదరాబాద్ నుంచి ఓ ఫౌండేషన్ డిజిటల్ ఎడ్యుకేషన్ పెట్టండి మేము మద్దతు ఇస్తామని ముందుకొచ్చింది. ఆరు కంప్యూటర్లు అందించింది. వాటితో ఒక ల్యాబ్ ఏర్పాటు చేసుకున్నాం. పిల్లలకు కంప్యూటర్ బేసిక్స్ నేర్పేందుకు ఒక ఇన్‌స్ట్రక్టర్‌ను నియమించి.. నా సొంత డబ్బుతో నెలకు రూ.3 వేల జీతం ఇస్తున్నాను. అలా పిల్లల సంఖ్య 190కి పెరిగింది. విద్యార్థులకు సరిపడా సిబ్బంది లేకపోవడంతో.. దాతల సహకారంతో ఇద్దరు ప్రైవేటు టీచర్లను పెట్టుకున్నాం. అయినా మరో ఇద్దరు అవసరం అయ్యారు. సొంత నిధులతో వాళ్లనూ నియమించాను. మొత్తం ఆరుగురు టీచర్లు రావడంతో ఒక్కసారిగా అంతా మారిపోయింది. కరాటే ఇన్‌స్ట్రక్టర్‌ను కూడా ఏర్పాటు చేసుకున్నాం. ఆడపిల్లలకు ఆత్మరక్షణ అవసరమనే ఉద్దేశంతో ప్రత్యేక కరాటే తరగతులు నిర్వహిస్తున్నాం.

**ప్రపంచంతో పరిచయం..**

ప్రతి క్లాస్ రూమ్‌కు ఒక రీడింగ్ కార్నర్ (లైబ్రరీ) ఏర్పాటు చేశాం. అక్కడ 100 నుంచి 150 పుస్తకాలు ఉంటాయి. ఖాళీ సమయంలో వాటిని చదువుకోవచ్చు. చదవగానే సరిపోదు, మరునాడు సమీక్ష రాసుకొని రావాలనే నియమం పెట్టాం. దీనివల్ల వ్యక్తీకరణ మెరుగుపడుతుంది. ఎంతో మెరుగుపడింది కూడా. మా పిల్లలు చిన్నచిన్న కథలు రాస్తున్నారు. వాటన్నిటినీ ఓ పుస్తకంగా తీసుకొచ్చే ఆలోచన ఉంది. విద్యార్థులను తరచూ బయటికి తీసుకు వెళ్తాను. రైతులతో, గొర్రెల కాపరులతో, పంచాయతీ సిబ్బందితో.. ఇలా రకరకాల వ్యక్తులతో మాట్లాడిస్తాను. పర్యావరణ పరిరక్షణపైనా అవగాహన కల్పిస్తున్నా. ఇటీవల మట్టి వినాయకులను తయారు చేసి పంపిణీ చేశారు మా విద్యార్థులు. రెసిడెన్షియల్ స్కూల్‌లో, మాడల్ స్కూల్‌లో గణనీయమైన సీట్లు సాధిస్తున్నారు మా వాళ్లు. ఒకరికి హకీంపేట స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశం లభించింది. మా తాత నోగూరి పురుషోత్తం ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేశారు. మనసున్న మనిషి. ఎన్నో జీవితాను తీర్చిదిద్దారు. ఆయన స్ఫూర్తితోనే నేను ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకున్నా. ఉద్యోగంలో చేరాక డిగ్రీ, నాలుగు పీజీలు చేశాను. పీహెచ్‌డీ చేస్తున్నాను. ఇటీవల అందుకున్న జాతీయ అవార్డును సమష్టి కృషి ఫలితంగా భావిస్తాను. బడిని బాగు చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు



# హీటెక్కించే గ్లామర్‌తో అషు.. స్టన్నింగ్



జూనియర్ సమంత అనే ఇమేజ్ తో సోషల్ మీడియాలో షార్ట్ వీడియోల ద్వారా పాపులర్ అయిన ఆషు రెడ్డి గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. బిగ్ బాస్ హౌస్ లోకి ఎంట్రీ ఇచ్చిన తర్వాత ఆషురెడ్డి ఇమేజ్ అమాంతం పెరిగిపోయింది. హౌస్ నుంచి బయటకొచ్చిన తర్వాత వర్క్ అవుట్ లు చేసి లుక్స్ మార్చేసింది. గ్లామర్ పరంగా హీరోయిన్స్ తో పోటీపడే రేంజ్ లో కనిపిస్తూ సందడి చేస్తోంది. ఆర్జీవీతో ఆషురెడ్డి చేసిన రెండు బోల్డ్ ఇంటర్వ్యూలు కూడా సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యాయి. వీటితో ఆషురెడ్డికి ఇన్ స్టాగ్రామ్ లో ఫాలోవర్స్ కూడా భారీగానే పెరిగారు. నటిగా ఎదగాలని అనుకుంటున్న ఈ బ్యూటీకి ఆశించిన స్థాయిలో సినిమా ఆఫర్స్ అయితే రావడం లేదు. కాని సోషల్ మీడియాలో విపరీతమైన పాపులారిటీతో దూసుకుపోతోంది. మీకోసం మేమున్నాం మేడమ్.. అనసూయకు ఫ్యాన్ భరోసా రెగ్యులర్ గా తన ఇన్ స్టాగ్రామ్ లో హాట్ హాట్ ఫోటోలతో కుర్రకారుకి నిద్రలేకుండా చేస్తోంది. ఎప్పటికప్పుడు గ్లామర్ ఫీస్ట్ ఇస్తూ తనని తాను షోకేస్ చేసుకుంటుంది. ఆమె అందాల ఫోటోలు విపరీతంగా వైరల్ అవుతూ ఉంటాయి. తాజాగా మరోసారి ఇన్ స్టాగ్రామ్ లో ఆమె షేర్ చేసిన స్టైలిష్ ఫోటోషూట్ వీడియోలు ట్రెండ్ అవుతున్నాయి. జ్యూయిలరీ ప్రమోషన్స్ కోసం ఈ ఫోటోలు తీసినట్లు కనిపిస్తోంది. కలర్ ఫుల్ శారీ కట్టుకొని పైట అంచు మడత పెట్టి మెడలో అందమైన డైమండ్ జ్యూయిలరీ అలంకరించుకొని ఆషురెడ్డి ఫొటోలకి ఫోజులు ఇచ్చింది. ఈ ఫోటోలలో ఆషు రెడ్డి లుక్స్ కూడా చార్మింగ్ గా మెరిసిపోతూ ఉన్నాయి. నడుము అందాలు ఆమె అందాన్ని రెట్టింపు చేస్తోంది. నగలు ధరించడం అనేది ప్రతి అమ్మాయికి ఇష్టమైన కల అంటూ ఈ ఫొటోలకి క్యాప్షన్ కూడా ఇచ్చింది.

# సమంత వస్తుందా..? రాదా..?



. ఎన్నో అంచనాలతో విడుదలైన సినిమా మిక్స్ డ్ టాక్ తెచ్చుకుంది. అయితే, ఈ మూవీ విడుదలకు ముందే సమంత అమెరికా వెళ్లిపోయింది. అయితే, వెళ్లేముందు ఇక్కడ ప్రమోషన్స్ చేసే వెళ్లింది. మ్యూజిక్ కన్సర్ట్ లో పార్టిసిపేట్ చేసింది. సోషల్ మీడియా ఇన్ఫ్లూయర్స్ తో కలిసి సందడి చేసింది. ఆ తర్వాత అమెరికా వెళ్లి, అక్కడ కూడా స్పెషల్ ప్రోగ్రామ్ లు చేసి తనకు వీలైనంత వరకు ప్రమోట్ చేసింది. కానీ, మూవీ మేకర్స్ అనుకున్నంత సక్సెస్ కాలేకపోయింది. కొంత మంది సూపర్ అంటూ కామెంట్స్ చేస్తుంటే, కొందరు మాత్రం అస్సలు బాలేదన్నారు. అయితే, మూవీ టీమ్ మాత్రం సక్సెస్ మీట్స్ చేయడానికి ప్లాన్ చేస్తోంది. అసలు కథ ఇదేనా? ఈ క్రమంలో సక్సెస్ మీట్ లో సమంత కూడా పాల్గొంటుందని తెలుస్తోంది. ఇప్పటికే సమంత అమెరికా నుంచి హైదరాబాద్ కి వచ్చేసింది అని ప్రచారం కూడా జరుగుతోంది. నిజానికి సమంత అమెరికా వెళ్లింది మూవీ ప్రమోషన్స్ కోసం కాదు. తన మైయోసైటిస్ చికిత్స తీసుకోవడానికి. దాని కోసమే ఆమె, ఎలాంటి కొత్త సినిమాలు కూడా ఒప్పుకోకుండా, సంవత్సరం పాటు బ్రేక్ తీసుకుంది. అయితే, అక్కడ చికిత్స తీసుకుందో లేదో కూడా తెలీదు, అప్పుడే హైదరాబాద్ కి వచ్చేసిందని తెలుస్తోంది. మళ్లీ చికిత్స కోసం అమెరికా వెళ్తుందేమో తెలీదు. కానీ, ప్రస్తుతం ఈ సక్సెస్ మీట్ కి సమంత పాల్గొంటుందా లేదా అనేది హాట్ టాపిక్ గా మారింది. సక్సెస్ మీట్ తర్వాత ఏర్పాటు చేసే ప్రెస్ మీట్ లో సమంత హాజరౌతుందా లేదా అని ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు. ఇకో, విషయానికి వస్తే, మొదటి వారం కలెక్షన్లు బాగానే రాబట్టింది. మొదటి వారాంతంలో రూ.70కోట్లకు పైగా రాబట్టింది. కానీ , ఆ తర్వాత ఫుల్ గా డ్రాప్ అయిపోయింది. మళ్లీ థియేటర్స్ లోకి కొత్త సినిమా వస్తే,ఖుషీ కలెక్షన్లు మరింత డ్రాప్ అయ్యే అవకాశం ఉంది. కొన్ని ఏరియాల్లో కలెక్షన్లు దారుణంగా ఉన్నాయని, ఆ ఏరియాల్లో నష్టం వాటిల్లే అవకాశం ఉందని తెలుస్తోంది.